www.epaper.asthramdaily.com

RNI : TGTEL/25/A1872

సామాన్యుడి అస్త్రం

తెలుగు దిన పత్రిక

సంగారెడ్డి- హైదరాబాద్

ఆదివారం, సెప్టెంబర్ 20,2026 | ఎడిటర్: పి. జయరాం | సంపుటి: 1 | సంచిక:200 | పేజీలు: 8 | వెల: రూ.5/-

ధర్మవరంలో మత సామరస్యం

శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలో మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన ఒక అరుదైన సంఘటన చోటుచేసుకుంది. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలంపాటలో చాందిని, మస్తాన్ వలి అనే ముస్లిం దంపతులు రూ.1,45,000 చెల్లించి ప్రసాదాన్ని కైవసం చేసుకున్నారు. ఈ ఘటన స్థానికంగా అందరి ప్రశంసలు అందుకుంటోంది.వట్టణంలోని పార్థసారథి నగర్, సిరికల్చర్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద శనివారం ఉత్సవ కమిటీ లడ్డూ వేలంపాట నిర్వహించింది. ఈ వేలంలో పలువురు పోటీ పడగా, చివరికి చాందిని, మస్తాన్ వలి దంపతులు అత్యధిక ధరకు లడ్డూను గెలుచుకున్నారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు వారిని శాలువాతో ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు.



మట్టిలో మాణిక్యాలకు కొలువులే లక్ష్యం



కోదాడలో అట్టహాసంగా 'మెగా జాబ్ మేళా'

- కోదాడలో మెగా జాబ్ మేళా
- కోదాడలో త్వరలో టాస్క్ కేంద్రం
- మంత్రులు శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి, అడ్లూరి
- నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించడం అభినందనీయం
- యువత నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి: గడ్డం ప్రసాద్
- నా ప్రజాజీవితంలో బాధపెట్టింది నిరుద్యోగ సమస్యే: ఉత్తమ్

సూర్యాపేట/కోదాడ,సామాన్యుడి అస్త్రం

గ్రామీణ ప్రాంతంలోని మట్టిలో మాణిక్యాలకు ఉద్యోగ అవకాశాలే(లక్ష్యంగా కోదాడలో మె గా జాబ్ మేళా(ఏర్పాటు చేసినట్లు భారీ నీటిఎ ారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ ుకుమార్‌రెడ్డి(అన్నారు. శనివారం కోదాడ సీసీ రెడ్డి విద్యానిలయంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాను శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసా ద్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, -మంత్రులు శ్రీధర్‌బాబు(, కోమటిరెడ్డి వెంక ట్‌రెడ్డి, అడ్లూరితో కలిసి ప్రారంభించారు. ఎం పికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అం దజేశారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడు తూ.. తెలంగాణలో రైతులు తమ భూములను అమ్ముకుని తమ పిల్లలను చది వించారని, వారి కష్టానికి తగిన ఫలితం అంది ంచాలని ఉద్దేశంతోనే ఈ జాబ్ మేళాను నిర్వ హించినట్లు తెలిపారు. జాబ్ మేళాకు 350 కంపెనీలు, 30 వేలకు పైగా అభ్యర్థులు హాజ రయ్యారని చెప్పారు. వీరిలో 5,625 మంది వివిధ కంపెనీలకు ఎంపికై ఉద్యోగాలు సా ధించినట్లు వెల్లడించారు. ఈ జాబ్ మేళాకు ప్ర ముఖ కంపెనీల తో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పలు సంస్థలను ఆహ్వానించామని తెలిపారు.కోదాడ, హుజూర్‌నగర్ నియో జకవర్గాల ప్రజలు తన కుటుంబ సభ్యులని మ ంత్రి ఉత్తమ్ అన్నారు. వారికి ఎంత చేసినా రు ణం తీర్చుకోలేనని, తాము పదవుల్లో ఉన్నా లేకపోయినా ఇక్కడి ప్రజల జీవితాల్లో వెలుగు లు నింపేందుకు నిరంతరం కృషి చేస్తాన న్నారు. యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవ కాశాలు కల్పించేందుకు మరిన్ని కార్యక్రమాలు చేపడతాన్నారు.

కోదాడలో త్వరలో టాస్క్ కేంద్రం

మంత్రులు శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంక ట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడు తూ.. యువతకు నైపుణ్య శిక్షణ అందించ డంతో పాటు ఉద్యోగ అవకాశాలను పెంపొ ందించేందుకు తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ కేంద్రాన్ని కోదాడలో త్వరలో ఏ ర్పాటు చేస్తామని సమాచార సాం కేతికత, ఎల క్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, పరిశ్రమల శా ఖ మంత్రి శ్రీధర్‌బాబు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష మ్ణ్‌కుమార్ తెలిపారు. మారుతున్న ఉద్యోగ రం గానికి అనుగుణంగా యువత తమ నైపు ణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచి ంచారు.కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాల అభివృద్ధి కోసం మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి నిరంతరం శ్రమిస్తున్నారని చెప్పారు. గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించాలనే సదుద్దేశంతో మెగా జాబ్ మేళా నిర్వహించిన మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి కృషి చిరస్మరణీయులన్నారు.

ఆకర్షణీయమైన రంగులు, డిజైన్లలో వైవిధ్యం

యూనిఫాం కలర్‌ఫుల్‌గా!



- వచ్చే ఏడాదికి ఇప్పటి నుంచే ప్రణాళిక
- సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

హైదరాబాద్, సామాన్యుడి అస్త్రం

విద్యార్థుల యూనిఫాంను మరింత ఆకర్షణీ యమైన రంగులు, కొత్త డిజైన్లతో వై విధ్యం గా ఉం డాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. విద్యార్థుల యూ నిఫాం(, ఇతర సామగ్రి పంపిణీపై శనివారం సీఎం ఉన్నతస్థా యి సమీక్ష నిర్వహిం చారు. వచ్చే ఏడాది పాఠశాలలు తెరిచిన రో జే యూనిఫాం విద్యార్థులకు అందజేయాలని, ఇప్పటి నుంచే ప్రణాళిక రూ పొందిం చాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాల ల్లో10 శా తం మంది విద్యార్థులు అదనంగా చేరే అవ కాశం ఉందని, అందుకు తగినట్టుగా కా ర్యాచరణ రూపొందించాలన్నారు.


ఎకరం ఎండినా వదిలిపెట్ట

- యాది పెట్టుకో రేవంత్.. రైతులకు నీరు, కరెంట్ ఇవ్వలేని ప్రభుత్వం
- కృష్ణా జలాలపై తెలంగాణకు స్పష్టమైన ప్రణాళిక ఏది?



తెలంగాణలో మళ్లీ కుండపోత

- తెలంగాణలో మళ్లీ చురుకైన రుతుపవనాలు.. పలు జిల్లాల్లో భారీ వర్షాలు
- దక్షిణ తెలంగాణ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కుండపోత వానలు



హరిబాబు హత్య కేసులో పురోగతి

- నిజామాబాద్‌లో హరిబాబును కత్తితో పొడిచి హత్య
- చెల్లెలి మృతికి ప్రతీకారంగా బావను చంపినట్లు చెప్పిన సంతోష్



వికసిత్ భారత్‌కు తెలంగాణ కీలకం

- క్యూర్-ప్యూర్-రేర్‌తో సమతుల్య అభివృద్ధి
- ఢిల్లీ సదస్సులో డిప్యూటీ సీఎం భట్టి

- 2047 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చడం లక్ష్యం
- దేశ జీడీపీలో మన వాటా 10% శాతానికి పెంపు దిశగా అడుగులు



హైదరాబాద్, సామాన్యుడి అస్త్రం

వికసిత్ భారత్) లక్ష్య సాధనలో తెల ంగాణ కీలక భాగస్వామిగా ము ందుకు సాగుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపేర్కొన్నారు. దేశం నిర్దేశించుకున్న భారీ ఆర్థిక ల క్ష్యాలను సుదూర ఆశయాలుగా కా కుండా, తక్షణ కార్యాచరణ బాధ్య తగా తెలంగాణ భావిస్తోందన్నారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్(నేతృత్వంలో శనివ ారం న్యూఢిల్లీలో జరిగిన 'వికసిత్ భారత్ దిశగా భారతదేశ ప్ర యాణానికి ఆర్థిక వనరుల సమీ కరణ' సదస్సులో డిప్యూటీ సీఎం ప్రసంగించారుదేశం అభివృద్ధిని సాధించేందుకు అవసరమైన ఆర్థిక వనరులను సమకూర్చుకుంటూనే, ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడుకోవడం, ఉత్పాదకతను పెంచడం, అభివృద్ధి ఫలాలను ప్రతి పౌరుడికి, ప్రతి ప్రా ంతానికి అందించడం ప్రధాన సవా లని భట్టి పేర్కొన్నారు. వికసిత్ భా రత్ నిర్మాణాన్ని కేంద్రం లేదా రా ష్ట్రాలు విడివిడిగా సాధించలేవని, సహకార సమాఖ్య స్ఫూర్తితో కలిసి ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ వన రులను సమర్థంగా సమీ క రించడంతో పాటు బలమైన సం స్థలు, పరస్పర సహకార విధానాలు అవసరమన్నారు.తెలంగాణ కేవలం నిధులను కోరేందుకు కాకుండా, స్ప ష్టమైన అభివృద్ధి ప్రణాళిక, ఆర్థిక వ నరుల సమీకరణకు నిర్దిష్ట వి ధానం, దీర్ఘకాలిక లక్ష్యంతో ఈ చ ర్చలో భాగస్వామ్యం అవుతుందని తెలిపారు. 2025--26లో రాష్ట్ర స్థూల ఉత్పత్తి(జీఎస్‌డీపీ) రూ.17.82 లక్షల కోట్లకు చేరిం దని, ప్రస్తుత ధరల ప్రకారం 10.7 శాతం వృద్ధి నమోదైందన్నారు. స్థిర ధరల ప్రకారం వాస్తవ జీఎస్‌డీపీ వృద్ధి 8.5 శాతంగా అంచనా వే స్తున్నట్లు చెప్పారు.

తిరుమలలో వైభవంగా సాగిన గరుడ సేవ

రెండు లక్షల మంది భక్తులతో పోటెత్తిన మాఢవీధులు

అమరావతి,సామాన్యుడి అస్త్రం

తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో అత్య ంత కీలక ఘట్టమైన గరుడ వాహన సేవ శనివా రం రాత్రి అంగరంగ వైభవంగా, కన్నుల పండు వగా జరిగింది. గరుత్మంతునిపై శ్రీదేవి, భూదేవి సమేతంగా కొలువైన శ్రీ మలయప్పస్వామి వారు తిరుమాడ వీధుల్లో విహరిస్తూ లక్షలాది మంది భ క్తులకు అభయమిచ్చారు. ఈ అపురూప దృశ్యాన్ని కనులారా వీక్షించేందుకు తరలివచ్చిన భక్తుల



"గోవిందా.. గోవిందా.." నామస్మరణలతో సప్త గిరులు మార్మోగాయి.

సుప్రీంకోర్టును ఆశ్రయించిన దానం

- హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన దానం నాగేందర్
- తన అనర్హతను సవాల్ చేస్తూ స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు



వికసిత్ భారత్‌కు తెలంగాణ కీలకం

మొదటి పేజీ తరువాయి

రెండింతలు పెరిగిన తలసరి ఆదాయం

రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4,18,931కు చేరిందని, ఇది జాతీయ సగటు రూ.2,19,575తో పోలిస్తే దాదాపు రెండింతలు అధికమని భట్టి వివరించారు. సేవల రంగం 13.5 శాతం, ద్వితీయ రంగం 9.4 శాతం వృద్ధి సాధించాయని తెలిపారు. 2047 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థ 1.21 ట్రిలియన్ డాలర్లకు చేరుతుందనే అంచనా ఉందని, అయితే 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని సంకల్పించామని ప్రకటించారు.తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ వాటాను ప్రస్తుతం ఉన్న దాదాపు 5 శాతం నుంచి 10 శాతానికి పెంచాలన్నది లక్ష్యమన్నారు. ప్రైవేట్ పెట్టుబడులు, సంస్థాగత నిధులు, సావరిన్ ఫండ్స్ నుంచి అధిక మొత్తంలో పెట్టుబడులను సమీకరించి, ప్రభుత్వ నిధులను వ్యూహాత్మకంగా



వినియోగించే నమూనా వైపు తెలంగాణ అడుగులు వేస్తోందన్నారు. అభివృద్ధి ఒకే నగరానికి పరిమితం కాకూడదని, అదే సమయంలో గ్రామీణ ప్రాంతాలు వెనుకబడకూడదన్న లక్ష్యంతో తెలంగాణ క్యూర్-ప్యూర్-రేర్ పేరుతో మూడు పరస్పర అనుసంధానిత ఆర్థిక ప్రాంతాలతో ప్రత్యేక అభివృద్ధి నమూనాను రూపొందించిందని భట్టి చెప్పారు.దేశంలో భవిష్యత్ నగరాలకు నమూనాగా 30 వేల ఎకరాలకు పైగా విస్తీర్ణంలో భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. దేశంలో తొలి నెట్-జీరో, ఏఐ ఆధారిత గ్రీన్ మెగాసిటీగా దీన్ని తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ప్రపంచస్థాయి విశ్వవిద్యాలయాలు, అంతర్జాతీయ పరిశోధనా కేంద్రాలు, క్లీన్ టెక్నాలజీ పార్కులు, పర్యావరణహిత నివాస ప్రాంతాలు ఇందులో భాగంగా ఉంటాయని వివరించారు. తెలంగాణ యువతే రాష్ట్రానికి అతిపెద్ద బలమన్నారు.సామాజిక భద్రత, అందుబాటులో వైద్యం, నాణ్యమైన గృహ వసతి, మహిళా పారిశ్రామికవేత్తలు, స్వయం సహాయక సంఘాలకు మద్దతు ద్వారా అభివృద్ధిలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేయాలన్నదే తమ విధానమన్నారు. సదస్సులో తెలంగాణ నుంచి రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు

తిరుమలలో వైభవంగా సాగిన గరుడ సేవ..

మొదటి పేజీ తరువాయి

శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో విశిష్టమైనది గరుడ సేవ

గరుడ వాహనంపై భక్తులను కటాక్షించిన మలయప్ప స్వామి

లక్షలాదిగా తరలివచ్చిన భక్తులతో కిక్కిరిసిన మాడ వీధులు

గోవింద నామస్మరణలతో మార్మోగిన తిరుమల కొండ

భక్తుల కోసం టీటీడీ భారీ ఏర్పాట్లు, నిరంతర పర్యవేక్షణ

శనివారం సాయంత్రం 6:30 గంటలకు వాహన మండపం నుంచి గరుడ వాహనంపై స్వామివారు బయటకు రాగానే, మాడ వీధుల్లోని గ్యాలరీలలో వేచి ఉన్న భక్తుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. గజరాజులు ముందు నడుస్తుండగా, భజన బృందాలు, కోలాటాలు, జీయంగార్ల ఘోష్టి, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు అత్యంత భక్తిశ్రద్ధలతో సాగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పిస్తూ స్వామివారిని దర్శించుకుని పులకించిపోయారు.

భక్తులతో కిక్కిరిసిన మాడ వీధులు

గరుడ సేవను తిలకించేందుకు దేశం నలుమూలల నుంచి లక్షలాదిగా భక్తులు తరలివచ్చారు. మాడ వీధుల్లోని 1.90 లక్షల మంది సామర్థ్యం గల గ్యాలరీలు శుక్రవారం రాత్రికే భక్తులతో కిక్కిరిసిపోయాయి. గ్యాలరీలలో వేచి ఉన్న భక్తులకు టీటీడీ శనివారం ఉదయం నుంచే పాలు, అన్నప్రసాదాలు, తాగునీరు, అల్పాహారం వంటివి నిరంతరాయంగా అందించింది. సుమారు 2000 మంది శ్రీవారి సేవకులు ఈ పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు సేవలందించారు.

టీటీడీ ఉన్నతాధికారుల నిరంతర పర్యవేక్షణ

భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి స్వయంగా మాడ వీధుల్లో పర్యటించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. జేఈవోలు శరత్, గోపీనాథ్ శిలాతోరణం వద్ద క్యూలైన్లలోని భక్తులకు అందుతున్న అన్నప్రసాదం, నీటి సరఫరాను పరిశీలించారు. సీవీఎస్వో మురళీకృష్ణ, ఎస్పీ సుబ్బరాయుడు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ సిబ్బందికి తగిన సూచనలిచ్చారు. సుమారు 600 మంది టీటీడీ ఉద్యోగులు తిరుమలలోని 8 కీలక ప్రాంతాల్లో సెక్టోరల్ అధికారులుగా విధులు నిర్వర్తించారు.వైష్ణవ సంప్రదాయంలో గరుడ సేవకు విశిష్ట ప్రాధాన్యం ఉంది. జ్ఞాన, వైరాగ్యాలకు ప్రతీక అయిన గరుత్మంతునిపై ఉన్న స్వామివారిని దర్శించుకుంటే సర్వపాపాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ



అద్భుతమైన కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, పలువురు టీటీడీ బోర్డు సభ్యులు, జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అర్ధాంగి వసుంధర దేవి కూడా ఈ వేడుకకు హాజరయ్యారు.

ఆకర్షణీయమైన రంగులు, డిజైన్లలో వైవిధ్యం

మొదటి పేజీ తరువాయి

ఈ విద్యా సంవత్సరం పంపిణీ చేసిన యూని ఫాం నాణ్యతపై తల్లిదండ్రుల నుంచి సంతృ ప్తి వ్యక్తమైందని సీఎం తెలిపారు. కాగా ప్రభు త్వ పాఠశాలలు, ప్రభుత్వ వసతిగృహాలు(రెసిడెన్షియల్స్ స్కూళ్ల విద్యార్థులకు ఒక జత యూనిఫాం పంపిణీ పూ ర్తయిందని, రెండో జత ఈ నెలాఖరులోగా అం దజేస్తామని ముఖ్యమంత్రికి అధికారులు తెలియజేశారు. కేజీబీవీ, మోడల్ స్కూల్ విద్యా ర్థులకు రెండు జతల యూనిఫాం ఇచ్చినట్లు తెలిపా రు.నోటు పుస్తకాలు, ప్లేట్లు, గ్లాసులు, కటోరాలు, స్కూన్లు ఇతర సామగ్రి కూడా పూర్తి స్థాయిలో అందజేసినట్లు వివరించారు. స మీక్షలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, సీఎం ప్రి న్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు సబ్యసాచి ఘోష్, బాల మాయాదేవి, అహ్మద్ నదీమ్, దివ్య దేవరాజన్, నవీన్ నికోలస్, శ్రుతి ఓజా, సైదులు, సంతోష్ ,సీతా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మట్టిలో మాణిక్యాలకు కొలువులే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాల అభివృద్ధి కోసం మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి నిరంతరం శ్రమిస్తున్నారని చెప్పారు. గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించాలనే సదుద్దేశంతో మెగా జాబ్ మేళా నిర్వహించిన మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి కృషి చిరస్మరణీయులన్నారు. ప్రస్తుతం ఏఐ హవా నడుస్తుందని సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా యువత మారాలని, అప్పుడే జీవితంలో నిలదొక్కుకోగలుగుతారని స్పీకర్ గడ్డం ప్రసాద్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు.ఏఐలో యువత తమ నైపుణ్యాలను రాష్ట్ర ఎప్పటికప్పుడు మెరుగుపరచుకో వాలన్నారు. ప్రభుత్వం సైతం యువతకు ఉద్యోగాల కల్పనకు తగిన ప్రాధాన్యతని ఇస్తుందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ, దేశంలోనే కోదాడలో నిర్వహించిన విధంగా జాబ్‌మేళా ఎక్కడా నిర్వహించలేదన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి గింజను ఉత్తమ్ ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్నామన్నారు. తన 32 ఏళ్ల ప్రజా జీవితంలో అత్యంత బాధ కలిగించినది నిరుద్యోగ సమస్య అని ఉత్తమ్ అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ఎంతో కష్టపడి, లక్షల్లో డబ్బు ఖర్చు చేసి వారి పిల్లలను చదివిస్తున్నారని.. ఆ పిల్లలకు ఉద్యోగాలు రాకపోవడంతో వారు చాలా నిరుత్సాహానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగ యువతకు ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో మెగా జాబ్‌మేళాను ఏర్పాటు చేసి 350 కంపెనీలను కోదాడ జాబ్‌మేళాకు రప్పించినట్లు స్పష్టం చేశారు.జాబ్‌మేళా ద్వారా 5,625 మందికి ఉద్యోగావకాశాలు వచ్చాయని, అందులో కొందరికి ఉద్యోగ నియామక పత్రాలు అందించగా, మరికొందరిని ఆయా కంపెనీలు వారి కంపెనీల వద్దకు రావాలని, అక్కడ చివరి ఇంటర్వ్యూ నిర్వహిస్తామని చెప్పాయని వెల్లడించారు. కాగా జాబ్‌మేళాకు 30వేలకు పైగా అభ్యర్థులొచ్చారు. తమ విద్యార్హత, నైపుణ్యాలకు సరిపోయే కంపెనీల వద్ద ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. జాబ్‌మేళాకు ప్రముఖ ఐఫోన్ల తయారీ సంస్థ ఫాక్స్‌కాన్‌తో పాటు పలు సాఫ్ట్‌వేర్, నిర్మాణరంగం, ఫార్మా, సిమెంట్ కంపెనీలతో పాటు 350 కంపెనీలు పాల్గొన్నాయి. ఉదయం నుంచి సాయంత్రం దాకా అభ్యర్థులను ఇంటర్వ్యూలు చేసి 5,625 మందిని షార్ట్ లిస్ట్ చేశారు. అందులో 3,500 మంఇ అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. మిగిలిన వారిని చివరి ఇంటర్వ్యూలకు వారి కంపెనీలకు రావాలని సూచించారు.ఇప్పటికే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేసిందని, మరిన్ని ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతి మాట్లాడు తూ.. గ్రామీణ యువతకు మంచి భవిష్యత్తు అందించాలనేదే మా ఆకాంక్ష అని అందులో భాగంగానే జాబ్ మేళాను నిర్వహించినట్లు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల ప్రజలు పడే బాధలు మాకు తెలుసని, వారి కష్టాన్ని గుర్తించే వారి జీవితాలలో వెలుగులు నింపేందుకే ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్, ఎస్పీ నరసింహ, కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లీశ్వరి, టీ పీపీసీ కార్యదర్శి సి.హెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి బీసీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీకాంత్, ఏఐసీసీ సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి , సూర్యాపేట డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న నల్లగొండ డిసిసి అధ్యక్షులు కైలాస్ నేత, టూరిజం మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టును ఆశ్రయించిన దానం నాగేందర్

మొదటి పేజీ తరువాయి

ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా తనపై అనర్హత వేటు వేస్తూ తెలంగాణ హైకోర్టు వెలువరించిన తీర్పును దానం నాగేందర్ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. శనివారం మధ్యాహ్నం ఆయన సర్వోన్నత న్యాయస్థానంలో స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్?పీ) దాఖలు చేశారు.బీఆర్ఎస్ తరపున గెలిచి, ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరిన దానం నాగేందర్‌పై శుక్రవారం హైకోర్టు అనర్హత వేటు వేసిన విషయం విదితమే. సాంకేతికంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా కొనసాగుతూనే 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయడం పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కిందకు వస్తుందని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు ఆయన శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ తీర్పునిచ్చింది.ఈ అనర్హత 2024 ఏప్రిల్ 23వ తేదీ నుంచే వర్తిస్తుందని న్యాయస్థానం తన తీర్పులో పేర్కొంది. దానం నాగేందర్‌పై దాఖలైన అనర్హత పిటిషన్లను తిరస్కరిస్తూ గతంలో స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టు కొట్టివేసింది. ఈ తీర్పుతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయినట్లుగా పరిగణించాలని, తీర్పు ప్రతులను స్పీకర్ కార్యాలయానికి, ఎన్నికల సంఘానికి పంపాలని ఆదేశాలు జారీ చేసింది.మరోవైపు, ఇదే వ్యవహారంలో బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇప్పటికే సుప్రీంకోర్టులో కేవియట్ పిటిషన్లు దాఖలు చేశారు. ఈ అంశంపై తమ వాదనలు వినకుండా ఎలాంటి ఏకపక్ష నిర్ణయం తీసుకోవద్దని వారు అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు.

తెలంగాణలో మళ్లీ కుండపోత

మొదటి పేజీ తరువాయి

తెలంగాణలో వర్షాలు మళ్లీ జోరందుకున్నాయి. నిన్నటి నుంచి రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు దంచికొడుతున్నాయి. ముఖ్యంగా దక్షిణ తెలంగాణ జిల్లాలైన మహబూబ్‌నగర్, వనపర్తి, జోగులాంబ గద్వాల, నాగర్‌కర్నూల్, నారాయణపేటలో కుండపోత వానలు పడుతున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, ములుగులో ప్రారంభమైన వానలు.. జయశంకర్ భూపాలపల్లి, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాలకూ విస్తరించాయి. రానున్న కొన్ని గంటల్లో వర్షాల తీవ్రత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ నిపుణులు సూచిస్తున్నారు.మరోవైపు, రెండు రోజులుగా విరామం ఇచ్చిన వానలు శనివారం సాయంత్రం హైదరాబాద్‌ను ముంచెత్తాయి. నగరం యొక్క దక్షిణ, మధ్య ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. హయత్‌నగర్‌లో అత్యధికంగా 63.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (ఆర్‌జీఐఏ) పరిసరాల్లో 59.5, రాజేంద్రనగర్‌లో 44.3, శివరాంపల్లిలో 44 మిల్లీమీటర్ల వర్షం పడింది. అయితే, నగరంలోని అన్ని ప్రాంతాల్లో వర్ష తీవ్రత ఒకేలా లేదు. రాబోయే నాలుగైదు రోజులు హైదరాబాద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉరుములతో కూడిన వర్షాలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.ఈ నేపథ్యంలో తెలంగాణకు మరో అల్పపీడనం ముప్పు పొంచి ఉంది. సెప్టెంబర్ 23-25 మధ్య బంగాళాఖాతంలో ఏర్పడే అల్పపీడనం రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ అల్పపీడనం ఉత్తర ఆంధ్రప్రదేశ్--దక్షిణ ఒడిశా తీరం వైపుగా పయనిస్తే తెలంగాణలో వర్షాలు మరింత తీవ్రరూపం దాల్చవచ్చు. దీని ప్రభావంతో ఉత్తర, తూర్పు, మధ్య తెలంగాణలో భారీ నుంచి అతిభారీ వర్షాలు, దక్షిణ, పశ్చిమ ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భావిస్తున్నారు. అయితే, అల్పపీడనం దిశను బట్టి వర్షపాతం విస్తరణలో మార్పులు ఉండొచ్చని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

హరిబాబు హత్య కేసులో పురోగతి

మొదటి పేజీ తరువాయి

నిజామాబాద్‌లో సంచలనం సృష్టించిన చిత్తరి హరిబాబు హత్య కేసు నిందితుడు, యూట్యూబర్ వైష్ణవి సోదరుడు గంధం సంతోష్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడు విశాఖపట్నం పారిపోయేందుకు ప్రయత్నిస్తుండగా పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన హరిబాబు, మాదాపూర్ గ్రామానికి చెందిన వైష్ణవి ప్రేమ వివాహం చేసుకున్నారు. అయితే, కుటుంబ కలహాల నేపథ్యంలో ఈ ఏడాది మార్చి 16న హరిబాబు తన భార్య వైష్ణవిని హత్య చేశాడు. ఈ కేసులో హరిబాబు, అతడి తల్లి, ఇద్దరు సోదరులు జైలుకు వెళ్లి ఇటీవల బెయిల్‌పై బయటకు వచ్చారు.

ఎకరం ఎండినా వదిలిపెట్ట

మొదటి పేజీ తరువాయి

జూరాల ఆయకట్టుకింద ఒక్క ఎకరం పంట ఎండిపోయినా ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. 'పెబ్బేరు చౌరస్తాలో చెపుతున్నా.. యాది పెట్టుకో రేవంత్.. జూరాల ఆయకట్టు కింద ఒక్క ఎకరం ఎండినా నిన్ను వదిలిపెట్టే ప్రసక్తే లేదు' అంటూ సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. జూరాల డ్యాంలో నీళ్లు ఉన్నా వాటిని రైతుల పొలాలకు(అందించడంలో ప్రభుత్వానికి అవగాహన, ప్రణాళిక లేదని విమర్శించారు.శనివారం వనపర్తి జిల్లా(పెబ్బేరు మండలం గుమ్మడం క్రాస్ రోడ్డు వద్ద రైతులతో కేటీఆర్ మాట్లాడారు. అనంతరం గుమ్మడం విద్యుత్ సబ్ స్టేషన్‌ను పరిశీలించి లాగ్‌బుక్‌ను తనిఖీ చేశారు. విద్యుత్ సరఫరా పరిస్థితిపై అధికారులను ప్రశ్నించడంతో పాటు రైతులను నేరుగా అడిగి వాస్తవ పరిస్థితులను తెలుసుకున్నారు. రైతులకు ఎన్ని గంటలు విద్యుత్ అందుతోందన్న దానిపై అధికారులు చెబుతున్న లెక్కలకు, క్షేత్రస్థాయిలో రైతులు చెబుతున్న పరిస్థితులకు తేడా ఉందని కేటీఆర్ పేర్కొన్నారు.రైతులు అవసరమైన సమయంలో సాగునీరు, విద్యుత్ అందక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. లో - వోల్టేజీ, తరచూ విద్యుత్ అంతరాయాలతో వ్యవసాయ మోటార్లు దెబ్బతింటున్నాయని, కాలువలకు నీరు అందక పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. రైతుల సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. రైతులకు వాస్తవంగా ఎన్ని గంటలు విద్యుత్ ఇస్తున్నారో లాగ్‌బుక్‌లో కాకుండా పొలాల్లోకి వెళ్లి చూడాలని, రైతులను అడిగితే అసలు పరిస్థితి తెలుస్తుందని అన్నారు.విద్యుత్ సరఫరాపై అధికారులు స్పష్టమైన సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి సొంత ప్రాంతానికి సమీపంలోనే రైతులు సాగునీరు, విద్యుత్ సమస్యలపై రోడ్డెక్కాల్సిన పరిస్థితి ఏర్పడిందని కేటీఆర్ విమర్శించారు.

సున్నం చెరువు పక్కన ప్లాట్లపై రగడ.. నిర్మాత సి.కళ్యాణ్‌పై పోలీసులకు ఫిర్యాదు

- అనుచరులతో వచ్చి బ్లూ షీట్లు వేశారంటూ సొసైటీ సభ్యుల ఆరోపణ
- గుట్టల బేగంపేట్ సర్వే నంబర్లు 12, 12/ఊ, 13లోని ప్లాట్లపై వివాదం
- తమ స్థలాల్లోకి ప్రవేశించి అడ్డంగా బ్లూ షీట్లు ఏర్పాటు చేశారని ప్లాట్ ఓనర్ల ఆరోపణ
- సి.కళ్యాణ్‌తో పాటు ప్రకాష్ ధారక్, ప్రేమలతపై చర్యలు తీసుకోవాలని మాదాపూర్ పోలీసులకు ఫిర్యాదు





సామాన్యుడి అస్త్రం / మాదాపూర్ :

మాదాపూర్‌లోని సున్నం చెరువు పరిసరాల్లో భూముల వ్యవహారం మరోసారి వివాదానికి దారితీసింది. గుట్టల బేగంపేట్ పరిధిలోని సర్వే నంబర్లు 12, 12/ఊ, 13లో తమకు చెందిన ప్లాట్లలోకి సినీ నిర్మాత సి.కళ్యాణ్‌తో పాటు మరికొందరు ప్రవేశించి బ్లూ షీట్లు ఏర్పాటు చేశారని ఆరోపిస్తూ సియాట్ సొసైటీ అధ్యక్షుడు శ్యామ్‌సింగ్, పలువురు ప్లాట్ యజమానులు మాదాపూర్ పోలీసులను ఆశ్రయించారు. తమ స్థలాల్లోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని పేర్కొంటూ చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.

236 ప్లాట్లు.. ఇప్పటికే 86 చెరువులో పోయాయంటూ ఆవేదన

సొసైటీ పరిధిలో మొత్తం 236 ప్లాట్లు ఉన్నాయని ప్లాట్ యజమానులు చెబుతున్నారు. వీటిలో ఇప్పటికే 86 ప్లాట్లు సున్నం చెరువు పరిధిలోకి వెళ్లిపోయాయని వారు పేర్కొన్నారు. మిగిలిన ప్లాట్ల విషయంలోనూ వివాదాలు తలెత్తుతుండటంతో తమ ఆస్తుల పరిస్థితి ఏమిటన్న ఆందోళన నెలకొందని చెబుతున్నారు.ఈ నేపథ్యంలో శనివారం ఉదయం సినీ నిర్మాత సి.కళ్యాణ్‌తో పాటు మరికొందరు వ్యక్తులు తమ ప్లాట్ల వద్దకు వచ్చి, అనుమతి లేకుండా స్థలాల్లోకి ప్రవేశించి బ్లూ షీట్లు ఏర్పాటు చేశారని ప్లాట్ యజమానులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో ఆరోపించారు. షీట్లు అడ్డుగా ఏర్పాటు చేయడంతో తమ ప్లాట్లలోకి తామే వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.

'గతంలోనూ కబ్జా ప్రయత్నాలు'

తమ ప్లాట్లపై గతంలోనూ కొందరు ఆక్రమణకు ప్రయత్నించారని, అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వెనక్కి తగ్గారని సొసైటీ సభ్యులు చెబుతున్నారు. తాజాగా మరోసారి భూముల్లోకి ప్రవేశించి తమను బెదిరించారని ఆరోపించారు.సి.కళ్యాణ్‌తో పాటు ప్రకాష్ ధారక్, ప్రేమలత అనే వ్యక్తుల పేర్లను ఫిర్యాదులో పేర్కొన్నట్లు ప్లాట్ యజమానులు తెలిపారు. తమ ప్లాట్లలో ఏర్పాటు చేసిన షీట్లను తొలగించి, స్థలాల్లోకి వెళ్లేందుకు ఆటంకం లేకుండా చూడటంతో పాటు బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాదాపూర్ పోలీసులను కోరారు.

భూమి ఎవరిది?.. పత్రాలే కీలకం

సున్నం చెరువు పరిసరాల్లోని భూములకు సంబంధించిన వివాదం కావడంతో సర్వే రికార్డులు, సొసైటీ లేఅవుట్, ప్లాట్ల రిజిస్ట్రేషన్ పత్రాలు, చెరువు హద్దులు తదితర అంశాలు కీలకంగా మారనున్నాయి. ప్లాట్ యజమానులు చేసిన ఆరోపణలపై పోలీసుల విచారణలో వాస్తవాలు తేలాల్సి ఉంది. ఈ కథనంలో పేర్కొన్న ఆరోపణలపై సి.కళ్యాణ్ లేదా ఫిర్యాదులో పేర్లు ఉన్న ఇతరుల స్పందన అందుబాటులో లేదు; వారి వివరణ వెలువడితే దానిని కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది.

ఎర్రవల్లి భూముల సర్వేలో మరో ట్విస్ట్..



- ఎర్రవల్లి 325 సర్వే నంబర్‌పై కొనసాగుతున్న పరిశీలన
- మొత్తం 388 ఎకరాల భూములపై అధికారుల సర్వే
- 180 ఎకరాలు తమవేనంటున్న వెంకటాపూర్ రైతులు
- పాత ఖాస్రా, సేత్వార్ రికార్డులు పరిశీలించాలని డిమాండ్
- ఎర్రవల్లి, వెంకటాపూర్, వరదరాజ్‌పూర్ హద్దుల పరిశీలన
- రైతులకు నోటీసుల తర్వాత ఎంజాయ్‌మెంట్ సర్వే

హైదరాబాద్,సెప్టెంబర్19, సామాన్యుడి అస్త్రం

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు చెందిన ఎర్రవల్లి ఫామ్‌హౌస్ సమీపంలోని ప్రభుత్వ భూముల సర్వేలో కీలక పరిణామం చోటుచేసుకుంది. సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 325లో ఉన్న 388 ఎకరాల భూమిపై రెవెన్యూ, సర్వే అధికారులు చేపట్టిన సర్వే మూడో రోజుకు చేరుకోగా, ఈ వివాదంలోకి పొరుగున ఉన్న వెంకటాపూర్ గ్రామస్థులు ప్రవేశించారు. సర్వే చేస్తున్న భూమిలో తమ వాటా కూడా ఉందని వారు కొత్త వాదనను తెరపైకి తెచ్చారు.వివరాల్లోకి వెళితే, సర్వే నంబర్ 325 కింద ఉన్న మొత్తం 388 ఎకరాల భూమిలో కేవలం 250 ఎకరాలు మాత్రమే ఎర్రవల్లికి చెందినవని, మిగిలిన సుమారు 180 ఎకరాలు తమ వెంకటాపూర్ గ్రామ పరిధిలోకి వస్తాయని గ్రామస్థులు చెబుతున్నారు. గతంలో రెవెన్యూ అధికారులు పొరపాటున తమ గ్రామ పరిధిలోని భూమిని ఎర్రవల్లి సర్వే నంబర్‌లో కలిపారని వారు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఖస్రా, సేత్వార్ పహాణీ వంటి పాత రెవెన్యూ రికార్డుల ఆధారంగా సర్వేను పక్కాగా నిర్వహించి, తమ భూమిని గుర్తించి వేరు చేయాలని వారు అధికారులను డిమాండ్ చేస్తున్నారు.మరోవైపు, అధికారులు తమ సర్వే ప్రక్రియను వేగవంతం చేశారు. ఈ భూమిని ప్రస్తుతం సాగు చేస్తున్న రైతులను గుర్తించే పనిలో భాగంగా వారికి నోటీసులు జారీ చేయడం ప్రారంభించారు. మొత్తం 215 మందికి నోటీసులు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకోగా, శనివారం ఒక్కరోజే సుమారు 50 మందికి నోటీసులు అందజేశారు. నిర్దేశిత తేదీల్లో రైతులు తమ భూముల వద్దకు వచ్చి, సంబంధిత వివరాలు అందించాలని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు.ఈ నెల 21 నుంచి నాలుగు దశల్లో సర్వేను కొనసాగించనున్నట్లు అధికారులు తెలిపారు. నోటీసుల జారీ ప్రక్రియ పూర్తయ్యాక, క్షేత్రస్థాయిలో ప్రస్తుతం భూమిని సాగు చేస్తున్న, అనుభవంలో ఉన్న రైతులను గుర్తించేందుకు 'ఎంజాయ్‌మెంట్ సర్వే' కూడా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. అయితే, వెంకటాపూర్ గ్రామస్థుల వాదనతో ఈ సర్వే ప్రక్రియ మరింత సంక్లిష్టంగా మారింది. రెండు గ్రామాల మధ్య నెలకొన్న ఈ సరిహద్దు వివాదాన్ని అధికారులు ఎలా పరిష్కరిస్తారన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

మహిళ జుట్టుపట్టి ఈడ్చిన హోంగార్డు.. కేసు నమోదు, అరెస్ట్!

- ఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్ కాదని రైల్వే శాఖ స్పష్టీకరణ
- హఫీజ్‌పేట్ రైల్వే స్టేషన్ వద్ద మహిళపై దురుసు ప్రవర్తన
- వైరల్ వీడియోపై స్పందించిన అధికారులు.. తెలంగాణ పోలీస్ హోంగార్డుగా గుర్తింపు
- నిందితుడు ఆనంద్‌పై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్న మియాపూర్ పోలీసులు





సామాన్యుడి అస్త్రం / హఫీజ్‌పేట్ :

హఫీజ్‌పేట్ రైల్వే స్టేషన్ సమీపంలో ఓ మహిళపై యూనిఫాంలో ఉన్న సిబ్బంది దురుసుగా ప్రవర్తించిన ఘటన తీవ్ర కలకలం రేపింది. మహిళను కొట్టడంతో పాటు జుట్టు పట్టుకుని రోడ్డుపై ఈడ్చుకెళ్లినట్లు కనిపిస్తున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో అధికారులు స్పందించారు. తొలుత దాడికి పాల్పడిన వ్యక్తి రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పీఎఫ్) కానిస్టేబుల్‌గా ప్రచారం జరిగింది. అయితే దక్షిణ మధ్య రైల్వే విచారణ అనంతరం అతను ఆర్‌పీఎఫ్ సిబ్బంది కాదని, తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖకు చెందిన హోంగార్డు అని స్పష్టం చేసింది.

వైరల్ వీడియోతో వెలుగులోకి..

శుక్రవారం రాత్రి హఫీజ్‌పేట్ రైల్వే స్టేషన్ సమీపంలో జరిగినట్లు చెబుతున్న ఈ ఘటనకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారమైంది. వీడియోలో యూనిఫాంలో ఉన్న వ్యక్తి ఓ మహిళతో వాగ్వాదానికి దిగడం, ఆ తర్వాత ఆమెపై దాడి చేసి జుట్టు పట్టుకుని ఈడ్చుకెళ్లడం కనిపిస్తోంది. అక్కడున్న మరో వ్యక్తి అడ్డుకునేందుకు ప్రయత్నించినప్పటికీ మహిళను కొంతదూరం ఈడ్చుకెళ్లిన దృశ్యాలు తీవ్ర విమర్శలకు దారితీశాయి.

ఆర్‌పీఎఫ్ కాదు.. తెలంగాణ పోలీస్ హోంగార్డు

వీడియో వైరల్ కావడంతో తొలుత సంబంధిత వ్యక్తిని ఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్‌గా పేర్కొంటూ ప్రచారం జరిగింది. దీంతో దక్షిణ మధ్య రైల్వే అధికారులు విచారణ చేపట్టారు. వీడియోలో కనిపిస్తున్న వ్యక్తి ఆర్‌పీఎఫ్‌కు చెందినవాడు కాదని, తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖకు చెందిన హోంగార్డు అని రైల్వే అధికారులు స్పష్టం చేశారు. హఫీజ్‌పేట్ రైల్వే స్టేషన్‌లో విధుల కోసం డిప్యుటేషన్‌పై పనిచేస్తున్నట్లు వెల్లడించారు. ఘటన అనంతరం అతడిని తిరిగి రాష్ట్ర పోలీస్ శాఖకు పంపించి, తదుపరి క్రమశిక్షణ చర్యల కోసం అప్పగించినట్లు పేర్కొన్నారు.

డీజీపీ ఆదేశాలు.. మియాపూర్ పోలీసుల చర్య

ఘటనపై రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ స్పందించారు. సంబంధిత హోంగార్డుపై శాఖాపరమైన చర్యలతో పాటు క్రిమినల్ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌ను ఆదేశించినట్లు తెలిపారు. అనంతరం మియాపూర్ పోలీసులు నిందితుడు ఆనంద్‌పై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు. ఘటనకు దారితీసిన పరిస్థితులు, వీడియోలో నమోదైన పరిణామాలపై పూర్తిస్థాయి విచారణ కొనసాగుతోంది.

ఇది ప్రకృతి తెచ్చిన కరవు కాదు, ముమ్మాటికీ కాంగ్రెస్ మార్క్ కరవు



- శ్రీశైలం నుంచి 84 టీఎంసీలు వాడామన్నది పచ్చి అబద్ధం
- గత మూడేళ్లలో ఏపీ 718, తెలంగాణ కేవలం 216 టీఎంసీలే వాడిందన్న హరీశ్ రావు
- రాష్ట్ర చరిత్రలోనే ఈ ఏడాది అత్యల్పంగా కృష్ణా జలాల వినియోగం
- నీళ్లు, మోటార్లు ఉన్నా ప్రభుత్వం వాడుకోలేకపోయిందని విమర్శ

హైదరాబాద్,సెప్టెంబర్19, సామాన్యుడి అస్త్రం

మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు ప్రకృతి వైపరీత్యం వల్ల వచ్చినవి కావని, ఇది ముమ్మాటికీ ప్రభుత్వ అసమర్థత వల్ల ఏర్పడిన కాంగ్రెస్ మార్క్ కరవు అని ఆయన ఆరోపించారు. కృష్ణా జలాలు వినియోగంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆయన ధ్వజమెత్తారు.శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ, ఈ ఏడాది శ్రీశైలం నుంచి 84 టీఎంసీల నీటిని వినియోగించుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో పేర్కొనడం పచ్చి అబద్ధమని కొట్టిపారేశారు. వాస్తవానికి కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా ఇప్పటివరకు కేవలం 8 టీఎంసీల నీటిని మాత్రమే మళ్లించారని ఆయన స్పష్టం చేశారు. కల్వకుర్తి పథకంలోని ఐదు మోటార్లలో కేవలం రెండే పని చేస్తుండటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.

బండి సంజయ్ మానవత్వం.. కాన్వాయ్ ఆపి ప్రమాద బాధితులకు సాయం

- రాజీవ్ రహదారిపై ప్రమాద బాధితులను ఆదుకున్న బండి సంజయ్
- డివైడర్‌ను ఢీకొని బోల్తా పడిన కారు.. బాలికకు తీవ్ర గాయాలు
- ఘటనను గమనించి తన కాన్వాయ్‌ను ఆపిన కేంద్ర మంత్రి
- గాయపడిన వారిని తన భద్రతా వాహనంలో ఆసుపత్రికి తరలింపు

హైదరాబాద్,సెప్టెంబర్19, సామాన్యుడి అస్త్రం

కేంద్ర సహాయ మంత్రి, బీజేపీ సీనియర్ నేత బండి సంజయ్ మానవత్వాన్ని చాటుకున్నారు. మార్గమధ్యంలో జరిగిన ఒక రోడ్డు ప్రమాదాన్ని గమనించిన ఆయన, వెంటనే తన కాన్వాయ్‌ను నిలిపివేసి సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ప్రమాదానికి గురైన బాధితులను తన భద్రతా వాహనంలోనే ఆసుపత్రికి తరలించి అండగా నిలిచారు.శనివారం సిద్దిపేట నుంచి గజ్వేల్ వైపు వెళుతున్న ఒక కారు రాజీవ్ రహదారిపై అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని బోల్తా పడింది. ఈ ప్రమాదం సమయంలో ఎయిర్ బ్యాగులు తెరుచుకోవడంతో కారు నడుపుతున్న వ్యక్తి, ముందు సీటులో ఉన్న ఆయన భార్య స్వల్ప గాయాలతో బయటపడ్డారు. అయితే, వెనుక



సీటులో కూర్చున్న వారి కుమార్తెకు తల, ముక్కు భాగాల్లో తీవ్ర గాయాలయ్యాయి.అదే సమయంలో సిరిసిల్ల వైపు వెళుతున్న బండి సంజయ్ ఈ ప్రమాదాన్ని గమనించారు. వెంటనే తన వాహనాన్ని ఆపి, భద్రతా సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు.

అక్టోబర్ 1న కరవు మండలాలను అధికారికంగా ప్రకటించండి

రాష్ట్రవ్యాప్తంగా 513 మండలాల్లో కరవు ఛాయలు ఉన్నట్టు ప్రాథమిక అంచనా పంట నష్టాన్ని నివారించి, సూక్ష్మ సేద్యం, ప్రకృతి సాగును ప్రోత్సహించాలని సూచన తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని, విశాఖపై ప్రత్యేక కార్యాచరణకు ఆదేశం ఎల్‌నినో ప్రభావంతో ఉద్యాన పంటల రక్షణకు తక్షణ చర్యలు చేపట్టాలని నిర్దేశం రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష



అమరావతి,సామాన్యుడి అస్త్రం

రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను శాస్త్రీయంగా అంచనా వేసి, అక్టోబర్ 1న కరవు మండలాలను అధికారికంగా ప్రకటించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఎక్కడా పంట నష్టం జరగకుండా, తాగునీటి ఎద్దడి తలెత్తకుండా పటిష్ఠమైన ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. కరవు పరిస్థితులపై ప్రతీ నెలా కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు పంపించాలని నిర్దేశించారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు, వ్యవసాయ-ఉద్యాన పంటల పరిస్థితి, రైతుల ఇబ్బందులు, తాగునీటి సరఫరా తదితర అంశాలపై శనివారం తన క్యాంపు కార్యాలయంలో సీఎం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.కరువు మండలాల గుర్తింపు ప్రక్రియ పూర్తి పారదర్శకంగా, శాస్త్రీయంగా ఉండాలని సీఎం స్పష్టం చేశారు. వర్షపాతం, పంటల సాగు, భూగర్భ జలాలు, నేలలో తేమ శాతం, ఉపగ్రహ చిత్రాలు, జలాశయాల్లో నీటి నిల్వలు వంటి ఆరు కీలక అంశాలను సమగ్రంగా విశ్లేషించి తుది నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

513 మండలాల్లో కరవు ఛాయలు

2026 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రాష్ట్రంలోని 28 జిల్లాల్లో ప్రాథమిక అంచనాల ప్రకారం మొత్తం 513 మండలాల్లో కరవు ఛాయలు అలుముకున్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వీటిలో 268 మండలాల్లో తీవ్రమైన వర్షాభావం, 245 మండలాల్లో మోస్తరు వర్షాభావం నెలకొందని తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలనను వ్యవసాయ శాఖ చేపడుతుందని, జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు పంట, దిగుబడి నష్టాన్ని అంచనా వేస్తాయని చెప్పారు. ఈ నివేదికలను కలెక్టర్లు సెప్టెంబర్ 24లోగా రెవెన్యూ, విపత్తుల నిర్వహణ శాఖకు సమర్పించాల్సి ఉంటుందన్నారు. సెప్టెంబర్ 29న జరిగే రాష్ట్ర స్థాయి కమిటీ సమావేశంలో ఈ ప్రతిపాదనలను పరిశీలించి, తుది జాబితాను సిద్ధం చేస్తామని అధికారులు వెల్లడించారు.

ఉద్యాన పంటల రక్షణ, సూక్ష్మ సేద్యానికి ప్రాధాన్యత

వర్షాభావ పరిస్థితులతో పాటు ఎల్‌నినో ప్రభావం వల్ల ఉద్యాన పంటలు ప్రమాదంలో ఉన్నాయని అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. రాష్ట్రంలోని 21 జిల్లాల్లో 1,357 రైతు భరోసా కేంద్రాల పరిధిలోని పంటలు 'హై రిస్క్' కేటగిరీలో ఉన్నాయని, సుమారు 17,916 హెక్టార్లలో నారింజ, బత్తాయి, మామిడి, మిరప, ఉల్లి వంటి పంటలు ప్రభావితం కానున్నాయని తెలిపారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, ఉద్యాన పంటలను కాపాడేందుకు ఇప్పటికే రూ.190 కోట్లు కేటాయించామని, వాటికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. నీటి లభ్యత తగ్గుతున్న నేపథ్యంలో తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణాన్ని కాపాడేందుకు సూక్ష్మ సేద్యం (మైక్రో ఇరిగేషన్) వైపు రైతులను ప్రోత్సహించాలని నిర్దేశించారు. ఏపీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ (ఎపీఎంఐపీ) సేవలను 'మన మిత్ర' వాట్సప్ గవర్నెన్స్ ద్వారా రైతులకు అందుబాటులోకి తేవడాన్ని ప్రశంసించారు. సూక్ష్మ సేద్యంతో పాటు ప్రకృతి సేద్యం వైపు రైతులను మళ్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

తాగునీటి ఎద్దడిపై ప్రత్యేక దృష్టి.. విశాఖకు కార్యాచరణ

రాష్ట్రంలో ఏ ఒక్క ప్రాంతంలోనూ ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. బోర్లపై ఆధారపడిన ప్రాంతాల్లో అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ముఖ్యంగా విశాఖపట్నం నగరంలో భవిష్యత్తులో తాగునీటి సమస్య తలెత్తకుండా ఇప్పటి నుంచే పక్కా కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. ఇంజినీర్లు, కాంట్రాక్టర్లతో తక్షణమే అత్యవసర సమావేశం నిర్వహించి తాగునీటి సరఫరా పనులను వేగవంతం చేయాలన్నారు.విశాఖ సమీపంలోని రిజర్వాయర్లను యుద్ధప్రాతిపదికన నింపేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని, మేఘాద్రిగడ్డకు పోలవరం ఎల్ఎంసీ ప్యాకేజీ-8 కింద పైపులైన్ ద్వారా నీటిని తరలించే పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ప్రస్తుతం విశాఖ నగరానికి మరో రెండు నెలలకు సరిపడా నీటి నిల్వలు ఉన్నాయని ఈ సందర్భంగా అధికారులు సీఎంకు వివరించారు.

మోదీ, గడ్కరీలకు ధన్యవాదాలు తెలిపిన పవన్ కల్యాణ్



కొప్పర్తి-కడప బైపాస్ రహదారికి రూ. 304 కోట్లు కేటాయించిన కేంద్రం రాష్ట్రాభివృద్ధికి కేంద్రం ఎంతో సహకరిస్తోందన్న పవన్ కల్యాణ్ ఈ ప్రాజెక్టు కారణంగా రాయలసీమలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుందని వెల్లడి

అమరావతి,సామాన్యుడి అస్త్రం

కడప జిల్లాలోని కొప్పర్తి ఇండస్ట్రియల్ కారిడార్ ను కడప బైపాస్‌తో అనుసంధానించే నూతన రహదారి నిర్మాణ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఈ ప్రాజెక్టు మంజూరుతో పాటు రూ. 304.44 కోట్ల నిధులను కేటాయించినట్లు కేంద్ర రహదారులు, ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అధికారికంగా ప్రకటించారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేస్తూ సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ప్రధానమంత్రి మోదీకి, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర మౌలిక వసతుల కల్పనకు, పారిశ్రామిక పురోగతికి కేంద్ర ప్రభుత్వం నిరంతరం అందిస్తున్న సహకారం అభినందనీయమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. విశాఖపట్నం-చెన్నై పారిశ్రామిక కారిడార్‌లో (ఎజ×జ) కొప్పర్తి అత్యంత కీలకమైన నోడ్‌గా ఉందన్న ఆయన... కొత్తగా నిర్మించే అనుసంధాన రహదారి అందుబాటులోకి వస్తే పారిశ్రామిక సరుకు రవాణా మరింత వేగవంతం, సులభతరం అవుతుందని వెల్లడించారు. ఈ ప్రాజెక్టు ఫలితంగా రాయలసీమ ప్రాంతంలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఏర్పడటంతో పాటు, భారీ స్థాయిలో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు, వాణిజ్య కార్యకలాపాలు పెరిగి రాయలసీమ ముఖచిత్రం మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

స్థానిక ఎన్నికల్లో కూటమిదే విజయం..

అమరావతి,సామాన్యుడి అస్త్రం

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయదుందుభి మోగిస్తుందని, వందకు వంద శాతం స్ట్రైక్ రేట్‌తో విజయాలు సాధిస్తామని ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ ధీమా వ్యక్తం చేశారు. విశాఖపట్నంలో ఈరోజు పర్యటించిన ఆయన పార్టీ కార్యకర్తలు, నాయకులతో సమావేశమై మాట్లాడారు. అభ్యర్థుల ఎంపికలో ఏవైనా పొరపాట్లు లేదా సమస్యలు ఎదురైతే వెంటనే పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకురావాలని సూచిస్తూ, స్థానిక వార్డుల వారీగా బలమైన నాయకత్వాన్ని సిద్ధం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్ని సీట్లలో పోటీ చేస్తున్నామనే సంఖ్య కంటే, గెలిచే బలం ఉన్న స్థానాల్లో నిలబడి కచ్చితమైన విజయం సాధించడమే ప్రాధాన్యమని స్పష్టం చేశారు.జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇవాళ్టి నుంచి పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి రానున్నారని నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. రాజకీయాల్లో అనుభవమే అసలైన పాఠమని పేర్కొంటూ, జీవీఎంసీ పరిధిలో గతంలో గెలిచిన, రెండో స్థానంలో నిలిచిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. =కేవలం టికెట్ వస్తే సరిపోదని... ప్రజల అవసరాలు, స్థానిక సమస్యల పరిష్కారం కోసం కేడర్ నిరంతరం శ్రమించాలని నిర్దేశించారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఐక్యత వల్లే రాష్ట్రంలో పెట్టుబడిదారులకు కొండంత భరోసా లభించిందని, ఉత్తరాంధ్రకు వస్తున్న భారీ ప్రాజెక్టులే దీనికి నిదర్శనమని చెప్పారు. జనసేన పార్టీ ఎల్లప్పుడూ ప్రజల ప్రయోజనాల కోసమే పనిచేస్తుందని తెలిపారు.



మంగళగిరిలో మహిళా క్రికెట్ జాతర..



డబ్ల్యూపీఎల్ ప్రారంభోత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన నారా బ్రహ్మణి

మంగళగిరిలో అట్టహాసంగా ప్రారంభమైన తొలి విమెన్స్ ఆంధ్ర ప్రీమియర్ లీగ్

నాలుగు జట్లతో మంగళగిరి వేదికగా సెప్టెంబర్ 27 వరకు టోర్నీ

మహిళా సాధికారతే లక్ష్యమన్న ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్

ఈ లీగ్‌కు దిగ్గజ క్రికెటర్ మిథాలీ రాజ్ మార్గదర్శకత్వం

అమరావతి,సామాన్యుడి అస్త్రం

ఆంధ్రప్రదేశ్‌లో మహిళా క్రికెట్‌కు కొత్త శకం మొదలైంది. రాష్ట్రంలోని యువ క్రీడాకారిణుల ప్రతిభను వెలుగులోకి తెచ్చి, జాతీయ, అంతర్జాతీయ వేదికలపై రాణించేలా ప్రోత్సహించడమే లక్ష్యంగా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మహిళల ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూఏపీఎల్) తొలి సీజన్ శనివారం అట్టహాసంగా ప్రారంభమైంది. మంగళగిరిలోని ఏసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగిన ఈ వేడుకకు హెరిటేజ్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రహ్మణి ముఖ్య అతిథిగా విచ్చేసి, టోర్నమెంట్‌ను లాంఛనంగా ప్రారంభించారు. భారత మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, ఈ లీగ్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్న మిథాలీ రాజ్‌తో కలిసి ఆమె ట్రోఫీని ఆవిష్కరించారు.అంతకుముందు, స్టేడియం ప్రాంగణానికి చేరుకున్న నారా బ్రహ్మణికి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఏసీఏ కార్యదర్శి, రాజ్యసభ ఎంపీ సానా సతీశ్ బాబు ఘనస్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసిన బ్రహ్మణి, మిథాలీ రాజ్‌తో కలిసి డబ్ల్యూఏపీఎల్ ట్రోఫీని ఆవిష్కరించి క్రీడా స్ఫూర్తిని చాటారు. ఈ సందర్భంగా నారా బ్రహ్మణి మాట్లాడుతూ, మహిళల కోసం ప్రత్యేకంగా ఇలాంటి ఒక ప్రీమియర్ లీగ్‌ను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇది రాష్ట్రంలోని యువ మహిళా క్రికెటర్లు తమ ప్రతిభను నిరూపించుకోవడానికి ఒక అద్భుతమైన వేదిక అని అభివర్ణించారు. సరైన అవకాశం లభిస్తే మహిళలు ఏ రంగంలోనైనా అద్భుతాలు సృష్టిస్తారని, ఈ లీగ్‌లో రాణించే క్రీడాకారిణులు భవిష్యత్ తరాలకు ఆదర్శంగా (రోల్ మోడల్స్‌గా) నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళగిరి వేదికగా ఇంత మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఏసీఏ అధ్యక్షుడు కేశినేని నాని, కార్యదర్శి సానా సతీశ్ బాబు, ఇతర నిర్వాహకులకు ఆమె ప్రత్యేక అభినందనలు తెలిపారు.రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రతిభావంతులైన యువ మహిళా క్రికెటర్లను గుర్తించి, వారికి మెరుగైన శిక్షణ, అవకాశాలు కల్పించడమే డబ్ల్యూఏపీఎల్ ప్రధాన లక్ష్యం. ఇక్కడ రాణించిన వారిని జాతీయ స్థాయిలో జరిగే ఉమెన్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్), భారత మహిళా క్రికెట్ జట్టుకు ఎంపికయ్యేలా ప్రోత్సహించాలన్నది ఏసీఏ సంకల్పం. ఈ లక్ష్యానికి మరింత బలాన్ని చేకూరుస్తూ, భారత క్రికెట్ దిగ్గజం మిథాలీ రాజ్ ఈ లీగ్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించడం విశేషం. ఆమె స్ఫూర్తితో యువ క్రీడాకారిణులు మరింత ఉత్సాహంగా రాణిస్తారని నిర్వాహకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.ఫ్రాంచైజీ పద్ధతిలో తొలిసారిగా నిర్వహిస్తున్న ఈ టీ-20 టోర్నమెంట్‌లో మొత్తం నాలుగు జట్లు పోటీపడుతున్నాయి. ఇందులో రాయలసీమ జెన్ స్టార్స్, గోదావరి ఈగల్స్, అమరావతి ఈ-ఛాంపియన్స్, వైజాగ్ ఫైర్ బర్డ్స్ జట్లు ఉన్నాయి. మంగళగిరిలోని ఏసీఏ స్టేడియం వేదికగా ఏడు రోజుల పాటు మొత్తం 13 మ్యాచ్‌లు జరగనున్నాయి. శనివారం మధ్యాహ్నం రాయలసీమ జెన్ స్టార్స్, గోదావరి ఈగల్స్ మధ్య తొలి మ్యాచ్ జరగగా, సాయంత్రం ప్రారంభోత్సవం అనంతరం అమరావతి ఈ-ఛాంపియన్స్, వైజాగ్ ఫైర్ బర్డ్స్ మధ్య రెండో మ్యాచ్ నిర్వహించారు. ప్రారంభోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, ప్రేక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నారా బ్రహ్మణిని నిర్వాహకులు ప్రత్యేక జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు, ఏసీఏ కోశాధికారి దండమూడి శ్రీనివాస్, అపెక్స్ కౌన్సిల్ సభ్యుడు డి. విష్ణుతేజ, క్రికెట్ ఆపరేషన్స్ డైరెక్టర్ కల్యాణ్ కృష్ణ, ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడు వైఎస్ రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టాలీవుడ్ భామ నిధి అగర్వాల్ కూడా సందడి చేశారు.



ఖైరతాబాద్‌లో దానం నాగేందర్ మళ్లీ పోటీ చేస్తారా?



ఖైరతాబాద్ ఉప ఎన్నికకు కాంగ్రెస్ సిద్ధమన్న మహేశ్ గౌడ్
అభ్యర్థిని హైకమాండ్ నిర్ణయిస్తుందని వెల్లడి
దానం నాగేందర్‌పై హైకోర్టు అనర్హత వేటు
మళ్లీ ఆయన బరిలోకి దిగడంపై స్పష్టత ఇవ్వని మహేశ్ గౌడ్
ప్రస్తుతానికి ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ

హైదరాబాద్, సామాన్యుడి అస్త్రం

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హతపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ స్పందించారు. కోర్టు తీర్పును గౌరవిస్తున్నట్లు తెలిపారు. ఖైరతాబాద్‌లో ఉప ఎన్నిక వచ్చినా కాంగ్రెస్ పార్టీ ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. అయితే కాంగ్రెస్ అభ్యర్థిగా ఎవరిని బరిలోకి దించాలన్నది పార్టీ అధిష్ఠానం నిర్ణయిస్తుందని స్పష్టం చేశారు.

దానం నాగేందర్ మళ్లీ పోటీ చేస్తారా అనే ప్రశ్నకు మహేశ్ గౌడ్ స్పష్టమైన సమాధానం ఇవ్వలేదు. ఈ విషయంలో హైకమాండ్ నిర్ణయమే తుది నిర్ణయమని చెప్పారు. అభ్యర్థి ఎంపికపై పార్టీ నాయకత్వం చర్చించి నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.దానం నాగేందర్ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున ఖైరతాబాద్ నుంచి గెలిచారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా సికింద్రాబాద్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. దీనిపై దాఖలైన అనర్హత పిటిషన్లను విచారించిన హైకోర్టు.. నాగేందర్‌ను ఎమ్మెల్యేగా అనర్హుడిగా ప్రకటించింది. 2024 ఏప్రిల్ 23 నుంచి అనర్హత వర్తిస్తుందని తీర్పు చెప్పింది. ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీగా మారిందని స్పష్టం చేసింది.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పార్టీ ఫిరాయింపులు జరగలేదని మహేశ్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పాలన, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ఎమ్మెల్యేలు ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నారని పేర్కొన్నారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిందని ఆయన ఆరోపించారు. ఈ విషయంలో బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు మాట్లాడటం సరికాదని వ్యాఖ్యానించారు.మరోవైపు ఖైరతాబాద్ ఉప ఎన్నికకు ఇంకా షెడ్యూల్ వెలువడలేదు. హైకోర్టు తీర్పుతో అసెంబ్లీ స్థానం ఖాళీ కావడంతో ఎన్నికకు మార్గం ఏర్పడింది. అసెంబ్లీ కార్యదర్శి నుంచి సమాచారం అందిన తర్వాత ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించనుంది.

ధైర్యంగా పోరాడదామని సీఎం రేవంత్ చెప్పారు: దానం నాగేందర్



పార్టీ ఫిరాయింపుల కేసులో దానంపై అనర్హత వేటు వేసిన హైకోర్టు
సుప్రీంకోర్టుకు వెళ్లే ఉద్దేశం తనకు లేదని వ్యాఖ్య
ఉపఎన్నికలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నానన్న దానం

హైదరాబాద్, సామాన్యుడి అస్త్రం

పార్టీ ఫిరాయింపుల కేసులో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పై తెలంగాణ హైకోర్టు అనర్హత వేటు వేస్తూ తీర్పును వెలువరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో దానం నాగేశ్వర్ మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కోర్టు తీర్పును తాను సమగ్రంగా చదివానని తెలిపారు. హైకోర్టు ఉత్తర్వులపై వ్యక్తిగతంగా సుప్రీంకోర్టుకు వెళ్లే ఉద్దేశం తనకు లేదని స్పష్టం చేశారు. ఈ అంశంపై అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాలా? వద్దా? అనేది పూర్తిగా అసెంబ్లీ స్పీకర్ తీసుకోవాల్సిన నిర్ణయమని వ్యాఖ్యానించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసినట్లు తెలిపిన దానం నాగేందర్... సీఎం తనను 'నువ్వు ఫైటర్‌వి, ధైర్యంగా పోరాడదాం' అని ప్రోత్సహించారని పేర్కొన్నారు. రాజకీయాల్లో ఎన్నికలు తనకు కొత్తేమీ కాదని, నియోజకవర్గ పరిధిలో క్షేత్రస్థాయి పోరాటాలు చేయడానికి, ఉపఎన్నికలను ఎదుర్కోవడానికి తాము, తమ పార్టీ కేడర్ సంపూర్ణంగా సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు.

తెలంగాణ కాంగ్రెస్‌లో కీలక మార్పులు..

రంగారెడ్డి డీసీసీ అధ్యక్షురాలిగా చిగిరింత పారిజాత
సంగారెడ్డి అధ్యక్షుడిగా పటోళ్ల చంద్రశేఖర్ రెడ్డి
రామగుండం కార్పొరేషన్ అధ్యక్షుడిగా ఎండీ ముస్తఫా
పార్టీ బలోపేతం దిశగా ఏఐసీసీ చర్యలు

హైదరాబాద్, సామాన్యుడి అస్త్రం

తెలంగాణ కాంగ్రెస్ సంస్థాగత బలోపేతం దిశగా పార్టీ అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకుంది. 'సంఘటన్ సృజన్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా మూడు జిల్లా కాంగ్రెస్ కమిటీలకు (డీసీసీ) నూతన అధ్యక్షులను నియమించింది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆమోదంతో పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఈ నియామక ఉత్తర్వులను విడుదల చేశారు. ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని ఆయన స్పష్టం చేశారు.రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలిగా చిగిరింత పారిజాత, సంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడిగా



పటోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, రామగుండం కార్పొరేషన్ డీసీసీ అధ్యక్షుడిగా ఎండీ ముస్తఫా నియమితులయ్యారు. హైదరాబాద్ మహానగరానికి సమీపంలో ఉండే రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాలు రాజకీయంగా అత్యంత కీలకమైనవి కాగా, రామగుండం ప్రధాన పారిశ్రామిక ప్రాంతం కావడంతో పార్టీ ఇక్కడ ప్రత్యేక దృష్టి సారించింది. దేశవ్యాప్తంగా పార్టీని జిల్లా స్థాయిలో బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ చేపట్టిన పునర్‌వ్యవస్థీకరణ చర్యల్లో భాగంగానే ఈ నియామకాలు జరిగినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

వరంగల్ ఎయిర్‌పోర్టుకు మంచి పేరు సూచించండి: ప్రజలను కోరిన సీఎం రేవంత్



ప్రాజెక్టును పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శ
భూసేకరణ కోసం రూ. 295 కోట్లు కేటాయించి, ఏఏఐకి భూమి అప్పగింత
మూడు ప్యాకేజీలుగా పనులు, డిసెంబర్‌లో శంకుస్థాపన చేసేందుకు ప్రణాళిక

హైదరాబాద్, సామాన్యుడి అస్త్రం

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వరంగల్ (మామునూరు) విమానాశ్రయానికి సముచితమైన పేరును సూచించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ మేరకు ఆయన శనివారం సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ఒక పోస్ట్ చేశారు. దశాబ్దాలుగా పెండింగులో ఉన్న ఈ ప్రాజెక్టును తమ ప్రజా ప్రభుత్వం సాకారం చేస్తోందని ఆయన పేర్కొన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు విలాసవంతమైన ఫామ్‌హౌస్‌లు, కుటుంబ ప్రయోజనాలపైనే దృష్టి సారించిందని, ప్రజలకు అత్యవసరమైన విమానాశ్రయ నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసిందని రేవంత్ రెడ్డి విమర్శించారు. తమ ప్రభుత్వం విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ కోసం రూ. 295 కోట్లు కేటాయించి, ఆ భూమిని ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకు (ఏఏఐ) అప్పగించినట్లు తెలిపారు. ఇది కేవలం విమానాశ్రయం మాత్రమే కాదని, పరిశ్రమలు, పర్యాటకం, విద్య, ఉపాధి, పెట్టుబడులకు ఒక నూతన ముఖద్వారమని ఆయన అభివర్ణించారు. అభివృద్ధి చెందుతున్న, అనుసంధానమవుతున్న తెలంగాణకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు.

మూడు ప్యాకేజీల్లో పనులు

విమానాశ్రయ నిర్మాణ పనులను ఏఏఐ మూడు ప్యాకేజీలుగా చేపడుతోంది. మొదటి ప్యాకేజీలో 953 ఎకరాల ప్రాంగణం చుట్టూ ప్రహరీ నిర్మాణం, రెండో ప్యాకేజీలో రన్‌వే, పార్కింగ్, డ్రైనేజీ వ్యవస్థల పనులు ఉంటాయి. మూడో ప్యాకేజీలో భాగంగా రూ. 213.59 కోట్ల అంచనా వ్యయంతో టెర్మినల్ భవనం, ఏటీసీ టవర్, ఫైర్ స్టేషన్, పవర్ సబ్‌స్టేషన్లను నిర్మించనున్నారు. వీటికి సంబంధించిన టెండర్లను నవంబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. డిసెంబర్‌లో విమానాశ్రయ నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

మూడు ప్యాకేజీలుగా నిర్మాణం -- ఏఏఐ టెండరు :

భూమి అందుబాటులోకి రావడంతో ఏఏఐ తన సాంకేతిక కార్యాచరణను శరవేగంగా పట్టాలెక్కించింది. ఈ ప్రాజెక్టును మొత్తం మూడు ప్యాకేజీలుగా విభజించి పనులు చేపట్టాలని నిర్ణయించింది. ఇప్పటికే మొదటి రెండు ప్యాకేజీలకు సంబంధించిన టెండర్ ప్రక్రియ తుది దశకు చేరుకోగా, సుమారు రూ.214 కోట్ల వ్యయంతో అధునాతన డొమెస్టిక్ ప్యాసింజర్ టెర్మినల్ బిల్డింగ్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) టవర్, అగ్నిమాపక కేంద్రం, ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ వర్క్‌షాప్‌ల నిర్మాణానికి టెండర్ల ప్రక్రియ ఖరారైంది. ప్రాథమిక దశలో 'ఏ-320' తరగతి బోయింగ్ విమానాలు సులువుగా ల్యాండ్ అయ్యే విధంగా రన్‌వే విస్తరణ, ఐఎఫ్ఆర్ (ఇన్‌స్ట్రుమెంట్ ఫ్లైట్ రూల్స్) సదుపాయాలను సిద్ధం చేస్తున్నారు.

గగన పథంలో సరికొత్త గేట్‌వే :

వరంగల్ విమానాశ్రయం కేవలం ప్రయాణికుల రాకపోకల కోసమే కాకుండా, రాష్ట్ర పారిశ్రామిక, పర్యాటక వృద్ధికి చోదక శక్తిగా మారనుందని ప్రభుత్వం భావిస్తోంది. యునెస్కో గుర్తింపు పొందిన చారిత్రక రామప్ప దేవాలయం, వేయిస్తంభాల గుడి, ప్రసిద్ధ మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరలను అంతర్జాతీయ స్థాయి పర్యాటకులకు మరింత చేరువ చేసేందుకు ఇది బాటలు వేస్తుంది. వరంగల్‌లో విస్తరిస్తున్న కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, ఐటీ హబ్‌లకు ప్రపంచ స్థాయి సంస్థలను ఆకర్షించేందుకు ఈ విమానాశ్రయం కీలకంగా మారనుంది.

జన్వాడ ఫాంహౌస్.. నాలాపై కట్టిన అక్రమ నిర్మాణమే: కాంగ్రెస్ ఎంపీలు

జన్వాడ ఫాంహౌస్ ను పరిశీలించిన కాంగ్రెస్ ఎంపీలు
ఈ ఫాంహౌస్ నిర్మాణానికి అనుమతులు లేవన్న ఎంపీ చామల
అసలు యజమాని ఎవరనే దానిపై అనుమానాలు ఉన్నాయని వ్యాఖ్య

హైదరాబాద్, సామాన్యుడి అస్త్రం



రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం జన్వాడలోని వివాదాస్పద ఫాంహౌస్‌ను (కేటీఆర్ ఫాంహౌస్ గా ఆరోపణలు) కాంగ్రెస్ పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యుల బృందం ఈరోజు నేరుగా పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బీఆర్ఎస్ కార్యకర్తలు నిరసనకు దిగి కాంగ్రెస్ బృందాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించడంతో పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ పరిశీలన అనంతరం మాట్లాడిన నాగర్ కర్నూలు ఎంపీ మల్లు రవి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి... జన్వాడ ఫాంహౌస్ నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేవని, మురుగునీటి కాలువ (నాలా) పైనే ఈ అక్రమ నిర్మాణాన్ని చేపట్టారని సంచలన ఆరోపణలు చేశారు.ఇంత పెద్ద ఎత్తున నిబంధనలకు విరుద్ధంగా విస్తరించిన ఈ ఫాంహౌస్ భూముల వెనుక పెద్ద ఎత్తున అక్రమాలు దాగి ఉన్నాయని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. కేటీఆర్ స్నేహితుడైన ప్రదీప్ రెడ్డి పేరుతో ఈ భూములు ఉన్నప్పటికీ, అసలు యజమానులెవరనే దానిపై అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. గతంలో సత్యం రామలింగరాజుకు చెందిన భూముల్లోనే ఈ ఫాంహౌస్ నిర్మించారని, శతబిష ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ పేరుతో ఉన్న ఈ స్థలాల్లో కేటీఆర్ అర్ధాంగి శైలిమతో పాటు ఆయన అత్తగారి పేరిట కూడా భూములు ఉన్నాయని ఆరోపించారు. కేటీఆర్ మున్సిపల్ మంత్రిగా ఉన్న హయాంలో తన అధికార దుర్వినియోగానికి పాల్పడి ఈ అక్రమ నిర్మాణాన్ని ప్రోత్సహించారని, గతంలో ఈ ఫాంహౌస్ దగ్గర డ్రోన్ కెమెరా ఎగురవేసినందుకు రేవంత్ రెడ్డిపై అక్రమ కేసులు బనాయించిన విషయాన్ని ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు గుర్తుచేశారు.

దానం నాగేందర్‌పై కోర్టు తీర్పు... కేసీఆర్‌కు చెంపపెట్టు అన్న మహేశ్ కుమార్ గౌడ్

తెలంగాణలో పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించింది కేసీఆరేనని విమర్శ
ప్రభుత్వాలను కూల్చివేయడం బీజేపీకి అలవాటుగా మారిందని ఆగ్రహం
దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను బీజేపీ నాశనం చేస్తోందని మండిపాటు
ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం కాంగ్రెస్‌దేనని ధీమా



హైదరాబాద్, సామాన్యుడి అస్త్రం

దానం నాగేందర్‌పై అనర్హత పిటిషన్ కేసులో కోర్టు ఇచ్చిన తీర్పు బీఆర్ఎస్, కేసీఆర్‌కు చెంపపెట్టు లాంటిదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల దుష్ట సంస్కృతిని ప్రవేశపెట్టిందే కేసీఆర్ అని తీవ్రంగా విమర్శించారు. కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని, ఎన్నిక జరిగితే ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం కాంగ్రెస్‌దేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు."గతంలో టీడీపీ టికెట్‌పై గెలిచిన తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను, కాంగ్రెస్ టికెట్‌పై గెలిచిన సబిత ఇంద్రారెడ్డిని బీఆర్ఎస్‌లో చేర్చుకుని మంత్రి పదవులు ఇచ్చింది కేసీఆర్ కాదా?" అని ప్రశ్నించారు. కేసీఆర్ చర్యల వల్లే రాష్ట్రంలో ఫిరాయింపుల సంస్కృతి పెరిగిపోయిందని ఆరోపించారు.అదే సమయంలో బీజేపీపైనా ఆయన విమర్శలు గుప్పించారు. ప్రభుత్వాలను కూల్చివేయడం, పార్టీలను చీల్చడం బీజేపీకి అలవాటని అన్నారు. దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య వ్యవస్థను బీజేపీ నాశనం చేస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేసీఆర్, బీజేపీ ఇద్దరూ ఒకే తరహా రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.

హైదరాబాద్‌లో ప్రమాదకరంగా ఒరిగిన భవనం బాహుబలి క్రేన్‌తో కూల్చివేత



హైదరాబాద్ గోపన్‌పల్లిలో ప్రమాదకరంగా ఒరిగిన భవనం
శుక్రవారం ఒక్కసారిగా ఒరగడంతో స్థానికుల్లో భయాందోళనలు
అక్రమ నిర్మాణంగా తేల్చిన అధికారులు

బాహుబలి క్రేన్ సహాయంతో కూల్చివేత పనులు ప్రారంభం
చుట్టుపక్కల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు

హైదరాబాద్, సామాన్యుడి అస్త్రం

హైదరాబాద్ గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్‌పల్లి ఎన్టీఆర్ నగర్‌లో ప్రమాదకరంగా ఒక వైపునకు ఒరిగిన నాలుగంతస్తుల భవనం కూల్చివేత పనులను అధికారులు చేపట్టారు. శుక్రవారం ఈ భవనం అకస్మాత్తుగా ఒక పక్కకు ఒరగడంతో స్థానిక నివాసితులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందిన వెంటనే అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.భవనం ఏ క్షణంలోనైనా కుప్పకూలే ప్రమాదం ఉండటంతో, ముందుజాగ్రత్త చర్యగా చుట్టుపక్కల ఇళ్లలోని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అనంతరం, శనివారం ఉదయం భవనాన్ని సురక్షితంగా కూల్చివేసేందుకు భారీ 'బాహుబలి క్రేన్'ను రంగంలోకి దించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిపుణుల పర్యవేక్షణలో కూల్చివేత ప్రక్రియ కొనసాగుతోంది.అధికారులు జరిపిన ప్రాథమిక విచారణలో, ఈ భవనాన్ని ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మించినట్లు వెల్లడైంది. నిర్మాణంలో నాణ్యతా లోపాలు, పటిష్ఠమైన పునాది లేకపోవడం వల్లే భవనం ఒరిగినట్లు అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనతో నగరంలో అక్రమ నిర్మాణాల భద్రతపై మరోసారి తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది.

5,500 మందికి 'ఉడాన్' శిక్షణ



టాస్క్, డెల్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో నిర్వహణ
మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో ఒప్పందం

హైదరాబాద్, సామాన్యుడి అస్త్రం

రాష్ట్రంలోని యువతకు సాంకేతికత రంగంలో శిక్షణ ఇచ్చేందుకు తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్), డెల్ టెక్నాలజీస్ కలిసి 'ఉడాన్' కార్యక్రమాన్నిచేపట్టనున్నాయి. ఈ మేరకు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు() సమక్షంలో శనివారం సచివాలయంలో టాస్క్, డెల్ టెక్నాలజీస్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఉడాన్ కార్యక్రమం కింద రాష్ట్రవ్యాప్తంగా 25 శిక్షణ కేంద్రాల్లో 5,500 మందికి మూడు నెలల పాటు శిక్షణ అందించనున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)(ఏఐ), క్లౌడ్ కంప్యూటింగ్(ఎలక్ట్రానిక్స్ తయారీ, ఎమర్జింగ్ టెక్నాలజీస్, డిజిటల్ స్కిల్స్‌తో పాటు పరిశ్రమల పరిజ్ఞానం, ఉద్యోగ సాధనకు అవసరమైన నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వనున్నారు. ఐఐటీ ఢిల్లీ రూపొందించిన కరిక్యులమ్‌ను వాడుతారు. డెల్ టెక్నాలజీస్ సాంకేతిక సహకారం అందిస్తుంది.కాగా, కార్యక్రమంలో ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి, రాష్ట్ర కౌన్సిల్ కార్యదర్శి రామ్, టాస్క్ సీఈవో నితిన్ కుమార్‌రెడ్డి, సీవోవో సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్ సీవోవో నిఖిల్, డెల్ టెక్నాలజీస్ సీనియర్ అకౌంట్ మేనేజర్ కృష్ణ కిషోర్, ఏపీజేసీ రీజినల్ సీఐవో, హైదరాబాద్ సైట్ డైరెక్టర్ రమేష్ జంపుల పాల్గొన్నారు.

వైఎస్ రాజశేఖరరెడ్డి, కేసీఆర్ పార్టీ ఫిరాయింపులను విపరీతంగా ప్రోత్సహించారు



పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు తీర్పు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెంపపెట్టు అన్న కిషన్ రెడ్డి
గతంలో సబిత, తలసాని రాజీనామా చేయకుండానే కేసీఆర్ వారికి మంత్రి పదవులు కట్టబెట్టారని మండిపాటు
భూదందాలు, అవినీతిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీపడుతున్నాయని విమర్శ

హైదరాబాద్, సామాన్యుడి అస్త్రం

ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలకు చెంపపెట్టు అని కేంద్ర మంత్రికిషన్ రెడ్డి అన్నారు. ఈరోజు హైదరాబాదులో మీడియాతో మాట్లాడిన ఆయన... ఉమ్మడి ఏపీలో వైఎస్ రాజశేఖరరెడ్డి, తెలంగాణలో కేసీఆర్ ప్రజాస్వామ్య సూత్రాలను పక్కనబెట్టి ఫిరాయింపులను విపరీతంగా ప్రోత్సహించారని ఆరోపించారు. గతంలో సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌లకు ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేయకుండానే మంత్రి పదవులు కట్టబెట్టారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూనే దానం నాగేందర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేశారని, బీజేపీ శ్రేణులు జరిపిన నిరంతర న్యాయపోరాటం వల్లే ఆయనపై అనర్హత వేటు ముప్పు వచ్చిందని స్పష్టం చేశారు.కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రెండూ భూదందాలు, అవినీతిలోనే పోటీపడుతున్నాయని... 'దోచుకోవడం-దాచుకోవడం' తప్ప ప్రజాక్షేమం పట్టడం లేదని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ పాలనపై అనేక అవినీతి ఆరోపణలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పటివరకు వారిపై ఏలాంటి కఠిన చర్యలు తీసుకోకుండా 'మ్యాచ్ ఫిక్సింగ్' రాజకీయాలు నడుపుతున్నారని విమర్శించారు. ఇచ్చిన హామీలు, ఆరు గ్యారంటీలు నెరవేర్చలేక ప్రజల దృష్టిని మళ్లించడానికే ఇరు పార్టీలు పరస్పరం నాటకాలు ఆడుతున్నాయని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు కాంగ్రెస్ ఎంపీ టికెట్ ఏ ప్రాతిపదికన ఇచ్చారో రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాబోయే ఏ ఎన్నికలకైనా బీజేపీ సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని వెల్లడించారు.

శంషాబాద్ సమీపంలో ఇన్నోవా కారు ప్రమాదం.. ఒకే ఫ్యామిలీకి చెందిన నలుగురి మృతి



గణేశ్ నిమజ్జనం వేడుకల నుంచి తిరిగి వస్తుండగా దుర్ఘటన
డ్రైవర్‌కు తీవ్ర గాయాలు.. పరిస్థితి విషమం
మృతులు మహబూబ్‌నగర్ జిల్లా వాసులుగా గుర్తింపు

హైదరాబాద్, సామాన్యుడి అస్త్రం

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ సమీపంలో శుక్రవారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు దుర్మరణం చెందారు. వేగంగా వెళ్తున్న ఇన్నోవా కారు ప్రమాదానికి గురవడంతో ఈ విషాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో కారు డ్రైవర్ తీవ్రంగా గాయపడగా, అతడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట్ మండలం మెట్టుగడ్డ తండాకు చెందిన ఒక కుటుంబం వినాయక నిమజ్జన వేడుకలు ముగించుకుని ఇన్నోవా కారులో శంషాబాద్ వైపు బయలుదేరింది. జాతీయ రహదారిపై పాలమాకుల గ్రామ సమీపంలోకి రాగానే వీరి వాహనం కల్వర్టును ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో కేతావత్ లింబ్యా (54), ఆయన భార్య కేతావత్ జమున (45), కాట్రావత్ మాన్‌సింగ్ (48), కేతావత్ వశ్రామ్ (45) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో లింబ్యా, మాన్‌సింగ్, వశ్రామ్ వ్యాపారులు కాగా, జమున గృహిణి. కారు డ్రైవర్ సబావత్ అశోక్‌కు తీవ్ర గాయాలు కావడంతో అతడిని శంషాబాద్‌లోని ట్రైడెంట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీస్తున్నారు.

పామాయిల్ తింటే గుండెకు ప్రమాదమా?

అనేక ప్యాకేజ్డ్ ఫుడ్స్‌లో పామాయిల్ ఇందులో శాచురేటెడ్ ఫ్యాట్స్ అధికం అధిక వినియోగంతో చెడు కొలెస్ట్రాల్ రెడ్ పామాయిల్‌లో యాంటీఆక్సిడెంట్లు నూనెను పదేపదే వేడి చేయడం వల్ల దుష్ప్రభావాలు

ఉదయం టిఫిన్ దగ్గర నుంచి సాయంత్రం తాగే టీతో పాటు తినే బిస్కెట్ల వరకు.. మనకు తెలియకుండానే పామాయిల్ రోజువారీ ఆహారంలో భాగమవుతోంది. ప్యాకేజ్డ్ ఫుడ్స్‌లో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. దీంతో పామాయిల్ పేరు వినగానే చాలామందికి ముందుగా గుర్తొచ్చేది 'ఆరోగ్యానికి హానికరమా?' అన్న ప్రశ్నే. అయితే దీనిపై నిపుణుల అభిప్రాయం కాస్త భిన్నంగా ఉంది. ఎంత తీసుకుంటున్నారు? ఏ రూపంలో తీసుకుంటున్నారు? అన్నదే అసలు విషయం.

పామాయిల్ అంటే..

ఆయిల్ పామ్ చెట్టు పండ్ల నుంచి పామాయిల్‌ను తయారు చేస్తారు. ఇందులో పాల్మిటిక్ యాసిడ్, ఒలియిక్ యాసిడ్, లినోలియిక్ యాసిడ్ వంటి కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. విటమిన్-ఈ, కెరోటినాయిడ్లు కూడా ఉంటాయి. అయితే పామాయిల్ ఆరోగ్యంపై చూపే ప్రభావం దాని శుద్ధి విధానం, తీసుకునే మోతాదు, వ్యక్తి ఆహారపు అలవాట్లపై ఆధారపడి ఉంటుంది.

రకాలు కూడా ఉన్నాయి

పామాయిల్‌లో ముడి లేదా రెడ్ పామాయిల్, శుద్ధి చేసిన పామాయిల్, పామ్ కెర్నల్ ఆయిల్ ప్రధాన రకాలు. రెడ్ పామాయిల్‌లో కెరోటినాయిడ్లు, విటమిన్-ఈ సమ్మేళనాలు ఎక్కువగా ఉంటాయి. శుద్ధి చేసే సమయంలో వీటిలో కొంత భాగం తగ్గిపోతుంది. పామ్ కెర్నల్ ఆయిల్‌ను పామ్ పండు విత్తనం నుంచి తీస్తారు.

గుండెకు ఎంత ముప్పు?

పామాయిల్‌లో కొలెస్ట్రాల్ ఉండదు. 100 గ్రాముల నూనెలో సుమారు 884 క్యాలరీలు, 49-50 గ్రాముల శాచురేటెడ్ ఫ్యాట్స్ ఉంటాయి. ఇవి ఎక్కువగా తీసుకుంటే చెడు కొలెస్ట్రాల్ పెరిగే అవకాశం ఉంటుంది. దీంతో గుండె సంబంధిత సమస్యల ముప్పు పెరగొచ్చు. అయితే పామాయిల్ గుండెకు నేరుగా హానికరమని చెప్పేందుకు ఆధారాలు లేవు.

మంచి కూడా ఉంది

మోతాదులో తీసుకుంటే పామాయిల్ నుంచి కొన్ని ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో ఉండే టోకోట్రియనాల్స్, టోకోఫెరాల్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు శరీరంలో ఆక్సిడేటివ్ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడొచ్చు. రెడ్ పామాయిల్‌లోని కెరోటినాయిడ్లు విటమిన్-ఏకు మూలంగా ఉపయోగపడతాయి.

అసలు సమస్య ఎక్కడంటే..

ఒకే నూనెను పదేపదే వేడి చేసి వాడటం మంచిది కాదు. ముఖ్యంగా ప్యాకేజ్డ్, అల్ట్రా ప్రాసెస్డ్ ఆహారాలను



ఎక్కువగా తీసుకుంటే పామాయిల్ వినియోగం కూడా పెరుగుతుంది. అధికంగా తీసుకుంటే బరువు పెరగడం వంటి సమస్యలు రావొచ్చు. అందుకే ఆహార లేబుల్స్ చూడటం అలవాటు చేసుకోవాలి.

ఎంత తీసుకోవాలి?

పామాయిల్‌ను పూర్తిగా దూరం పెట్టాల్సిన అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు. అయితే మితంగా తీసుకోవడం ముఖ్యం. రోజువారీ మొత్తం కేలరీల్లో శాచురేటెడ్ ఫ్యాట్స్ వాటా 10 శాతానికి మించకూడదని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచిస్తోంది. పామాయిల్‌తో పాటు నట్స్, విత్తనాలు, అన్‌శాచురేటెడ్ ఫ్యాట్స్ ఉండే నూనెలను ఆహారంలో సమతుల్యంగా చేర్చుకోవడం మంచిది. పామాయిల్ పేరు చూసి భయపడాల్సిన పనిలేదు. అదే సమయంలో ఎంత పడితే అంత వాడటం కూడా సరైంది కాదు. మోతాదు, నూనె నాణ్యత, వాడే విధానం, మొత్తం ఆహారపు అలవాట్లు.. ఇవే ఆరోగ్యంపై దాని ప్రభావాన్ని నిర్ణయిస్తాయి.


యవ్వనంగా కనిపించాలా?..
వీటిని ఆహారంలో చేర్చుకోండి..!



చర్మంపై ముడతలు తగ్గాలంటే చాలామంది ఖరీదైన రెటినాల్ క్రీమ్‌లు, సీరమ్‌ల వైపు చూస్తారు. కానీ వంటింట్లోనే ఉండే కొన్ని ఆహారాలు కూడా చర్మానికి లోపలి నుంచి బలం ఇస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి క్రీమ్‌లకు ప్రత్యామ్నాయం కాకపోయినా, చర్మ కణాల ఆరోగ్యాన్ని కాపాడుతూ యవ్వనంగా కనిపించేందుకు తోడ్పడతాయి. ఈ జాబితాలో ముందుగా చెప్పుకోవాల్సింది చిలగడదుంప గురించే. ఇందులో బీటా కెరోటిన్ పుష్కలంగా ఉంటుంది. శరీరం దీన్ని అవసరమైనప్పుడు విటమిన్-ఏగా మార్చుకుంటుంది. దీంతో చర్మ కణాల పునరుద్ధరణకు తోడ్పడుతుంది. ఉడికించి, కాల్చి లేదా చాట్‌లా తీసుకున్నా మంచి ప్రయోజనం ఉంటుంది. క్యారెట్‌లో కూడా ఇది ఎక్కువగా ఉంటుంది. పైగా ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు కాలుష్యం, ఎండ ప్రభావం నుంచి చర్మాన్ని కాపాడతాయి. పాలకూర, తోటకూర వంటి ఆకుకూరలను కూడా నిర్లక్ష్యం చేయొద్దని నిపుణులు చెబుతున్నారు. వీటిలో బీటా కెరోటిన్‌తో పాటు విటమిన్-సీ, ల్యూటిన్, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి. అలాగే గుడ్డు పచ్చసొనలో నేరుగా విటమిన్-ఏ లభిస్తుంది. దీనితో పాటు ప్రొటీన్, బయోటిన్, ఆరోగ్యకరమైన కొవ్వులు కూడా ఉండటంతో చర్మం, జుట్టు, గోళ్ల ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది. గుమ్మడికాయ కూడా ఈ జాబితాలో కీలకమైన ఆహారమే. ఇందులో బీటా కెరోటిన్ అధికంగా ఉంటుంది. కూర, సూప్, పులుసు రూపంలో తీసుకోవచ్చు. గుమ్మడికాయ రంగు ఎంత ముదురు నారింజ రంగులో ఉంటే అంత ఎక్కువ పోషకాలు ఉండే అవకాశం ఉంటుంది. క్యారెట్‌ను కొద్దిగా నెయ్యి లేదా వేరుశెనగలతో తింటే బీటా కెరోటిన్‌ను శరీరం మరింత సులభంగా గ్రహిస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. అయితే ఈ ఆహారాలు తింటే రెటినాల్ క్రీమ్‌ల అవసరం పూర్తిగా తీరిపోతుందని అనుకోవద్దని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. ఆహారం చర్మానికి లోపలి నుంచి పోషణ అందిస్తే, రెటినాల్ ఉన్న క్రీమ్‌లు నేరుగా చర్మంపై పనిచేస్తాయి. కాబట్టి ఆరోగ్యకరమైన ఆహారం, తగినంత నీరు, మంచి నిద్ర, సరైన చర్మ సంరక్షణ.. ఇవన్నీ కలిస్తేనే చర్మం ఎక్కువకాలం ఆరోగ్యంగా, యవ్వనంగా కనిపిస్తుంది.

షుగర్ బాధితులకు గుడ్‌న్యూస్..

మధుమేహం చికిత్సలో కీలక ముందడుగు పడింది. ప్రపంచంలోనే వారానికి ఒక్కసారి తీసుకునే బేసల్ ఇన్సులిన్‌ను భారత్‌లో అందుబాటులోకి తీసుకొచ్చారు. డెన్మార్క్‌కు చెందిన ఔషధ సంస్థ నోవో నార్డిస్క్ 'అవిక్లీ (ూఽఅనశ్రీఅ)' పేరుతో ఈ ఇన్సులిన్‌ను విడుదల చేసింది. టైప్-1, టైప్-2 మధుమేహంతో బాధపడే వారికి ఇది ఉపయోగపడనుంది. సాధారణంగా ఇన్సులిన్ తీసుకునే రోగులు రోజూ ఒకసారి లేదా అంతకంటే ఎక్కువసార్లు ఇంజెక్షన్ తీసుకోవాల్సి వస్తుంది. కొత్తగా వచ్చిన 'అవిక్లీ'తో వారానికి ఒక్కసారి ఇంజెక్షన్ తీసుకుంటే సరిపోతుంది. దీంతో ఏడాదికి 365 ఇంజెక్షన్ల స్థానంలో కేవలం 52 వేసుకుంటే చాలు. రోజూ సూది తీసుకోవాలనే భయంతో చాలామంది ఇన్సులిన్‌ను ఆలస్యంగా ప్రారంభిస్తుంటారని, ఈ సమస్యకు కొత్త చికిత్స ఉపయోగపడుతుందని కంపెనీ తెలిపింది. భారత్‌లో ప్రస్తుతం దాదాపు 10.1 కోట్ల మంది మధుమేహంతో బాధపడుతున్నారు. మరో 13.6 కోట్ల మందిలో ప్రీ డయాబెటిస్ లక్షణాలు ఉన్నాయి. అలాగే తొమ్మిది లక్షల మందికిపైగా టైప్-1 మధుమేహ రోగులు ఉన్నారు. టైప్-2 మధుమేహంతో బాధపడేవారిలో కూడా కొంతమందికి ఇన్సులిన్ తప్పనిసరిగా అవసరం అవుతోంది. ఈ ఇన్సులిన్‌ను ఫ్లెక్స్‌టచ్ పెన్ ద్వారా వారానికి ఒక్కసారి తీసుకోవాలి. ఇలా తక్కువసార్లు ఇంజెక్షన్ తీసుకోవాల్సి రావడంతో చికిత్సను క్రమం తప్పకుండా కొనసాగించే అవకాశం పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించే సామర్థ్యంలో ఇది రోజూ తీసుకునే ఇన్సులిన్‌తో పోలిస్తే మెరుగైన ఫలితాలు ఇచ్చినట్లు క్లినికల్ పరీక్షల్లో తేలిందని కంపెనీ వెల్లడించింది. భద్రత విషయంలో కూడా ఇదే స్థాయి ఫలితాలు నమోదయ్యాయని తెలిపింది. రోజూ ఇంజెక్షన్ల భయం, చికిత్స క్లిష్టంగా ఉండటం వల్ల చాలామంది



ఇన్సులిన్‌ను ఆలస్యంగా ప్రారంభిస్తారని వైద్యులు చెబుతున్నారు. అలాంటి వారికి వారానికి ఒక్కసారి తీసుకునే ఈ కొత్త ఇన్సులిన్ మంచి ప్రత్యామ్నాయంగా మారొచ్చని అభిప్రాయపడుతున్నారు. దీంతో మధుమేహ నియంత్రణ మరింత సులభం అయ్యే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.

సరిగా నిద్ర పోవట్లేదా? గుండెకు ప్రమాదం తప్పదంటున్న నిపుణులు!

మన శరీరానికి నిద్ర కేవలం విశ్రాంతి మాత్రమే కాదు.. గుండె ఆరోగ్యాన్ని కాపాడే కీలక ఆధారం కూడా. రోజూ సరిపడా, నాణ్యమైన నిద్ర లేకపోతే గుండెపై అదనపు భారం పడుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. నిద్ర సమయంలో శరీరం తనను తాను పునరుద్ధరించుకోవడంతో పాటు హార్మోన్ల సమతుల్యం, రక్తపోటు నియంత్రణ, ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడం వంటి కీలక ప్రక్రియలు జరుగుతాయి. ఈ విశ్రాంతి దశ తగ్గిపోతే గుండె జబ్బులు, గుండెపోటు, పక్షవాతం వంటి సమస్యల ముప్పు పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. సాధారణంగా ఆరోగ్యకరమైన నిద్రలో రక్తపోటు 10 నుంచి 20 శాతం వరకు తగ్గి, గుండె స్పందన కూడా నెమ్మదిస్తుంది. అయితే రోజుకు ఏడు గంటల కంటే తక్కువ నిద్రపోతే ఈ సహజ ప్రక్రియ దెబ్బతింటుంది. దీంతో రక్తపోటు ఎక్కువసేపు అధికంగానే ఉండటం, ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్ పెరగడం, ఇన్సులిన్ నిరోధకత, బరువు పెరగడం వంటి మార్పులు చోటుచేసుకుంటాయి. ఇవన్నీ గుండె ఆరోగ్యాన్ని క్రమంగా దెబ్బతీసే ప్రధాన కారణాలుగా మారతాయి.

గుండెకు కూడా క్యాన్సర్ వస్తుందా? వైద్య నిపుణులు చెప్పిన నిజాలు!



గుండెకు కూడా క్యాన్సర్ వస్తుందా? చాలా మందిలో ఈ సందేహం ఉంటుంది. అందుకు నిపుణులు సమాధానం ఇచ్చారు. గుండెకు కూడా క్యాన్సర్ వస్తుందని తెలిపారు. కానీ అది అత్యంత అరుదైన క్యాన్సర్లలో ఒకటని వెల్లడించారు. ఎన్డీటీవీ కథనం ప్రకారం... గుండెలో ఏర్పడే కణితులను నిర్లక్ష్యం చేయొద్దని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొన్ని కణితులు క్యాన్సర్ కాకపోయినా.. చికిత్స ఆలస్యమైతే ప్రాణాపాయం కలిగించే ప్రమాదం ఉందని చెబుతున్నారు.

గుండెకు క్యాన్సర్ ఎందుకు అరుదు?

క్యాన్సర్ అంటే శరీరంలోని కణాలు అదుపు తప్పి ఇబ్బడిముబ్బడిగా పెరగడం. అయితే గుండె కండరాల కణాలు పెద్దయ్యాక చాలా తక్కువగా విభజన చెందుతాయి. అందుకే గుండెలోనే కొత్తగా క్యాన్సర్ ఏర్పడే అవకాశం చాలా తక్కువగా ఉంటుంది. గుండెలో కనిపించే చాలా కణితులు క్యాన్సర్ కావు. కొన్ని ఇతర అవయవాల నుంచి వ్యాపించి గుండెకు చేరుతాయి.

క్యాన్సర్ కాకపోయినా ప్రమాదమే

గుండెలో ఎక్కువగా కనిపించే కణితిని 'మైక్సోమా' అంటారు. ఇది సాధారణంగా క్యాన్సర్ కాదు. అయినా దాని పరిమాణం, ఉన్న ప్రాంతాన్ని బట్టి రక్తప్రసరణకు ఆటంకం కలిగిస్తుంది. కొన్నిసార్లు కణితి నుంచి విడిపోయిన చిన్న భాగాలు రక్తంతో కలిసి మెదడు లేదా ఇతర అవయవాలకు చేరి స్ట్రోక్, అవయవాలకు రక్తప్రసరణ ఆగిపోవడం వంటి సమస్యలకు దారితీస్తాయి. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, స్పృహ తప్పడం, గుండె వైఫల్య లక్షణాలు, జ్వరం, తీవ్రమైన అలసట, కారణం లేకుండా బరువు తగ్గడం కూడా కనిపించొచ్చు. ఇలాంటి కణితులను శస్త్రచికిత్సతో పూర్తిగా తొలగించే అవకాశం చాలా సందర్భాల్లో ఉంటుంది.

గుండెలో వచ్చే క్యాన్సర్లు ఏవి?

గుండెలోనే ప్రారంభమయ్యే క్యాన్సర్లు చాలా అరుదు. కానీ అవి వేగంగా వ్యాపించే స్వభావం కలిగి ఉంటాయి. ఇవి గుండె కండరాలు, కవాటాలు, గుండె స్పందనను నియంత్రించే వ్యవస్థపై ప్రభావం చూపుతాయి. ఫలితంగా గుండె కొట్టుకునే తీరు మారడం, గుండె వైఫల్యం, రక్తప్రసరణలో ఆటంకం వంటి సమస్యలు ఎదురవుతాయి. మరోవైపు ఊపిరితిత్తులు, రొమ్ము, మూత్రపిండాలు లేదా రక్తానికి సంబంధించిన క్యాన్సర్లు కొన్నిసార్లు గుండెకు కూడా వ్యాపించే అవకాశం ఉంటుంది.

ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేయొద్దు

గుండెలో కణితులు ఉన్నా వాటి లక్షణాలు సాధారణ గుండె సమస్యల్లాగే ఉంటాయి. అందుకే గుర్తించడం కష్టమవుతుంది. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, తగ్గని ఛాతీనొప్పి, గుండె వేగంగా కొట్టుకోవడం, తరచూ స్పృహ తప్పడం, కాళ్లు వాపు, తీవ్రమైన అలసట వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

ఎలా గుర్తిస్తారు? చికిత్స ఏంటి?

గుండె అల్ట్రాసౌండ్, కార్డియాక్ ఎంఆర్ఐ, కార్డియాక్ సీటీ స్కాన్ వంటి పరీక్షలతో కణితి పరిమాణం, స్థానం, స్వభావాన్ని గుర్తిస్తారు. అవసరమైతే కణజాల నమూనాను కూడా పరీక్షిస్తారు. కణితి క్యాన్సర్ కాదంటే శస్త్రచికిత్సతో తొలగిస్తారు. క్యాన్సర్ అయితే సర్జరీతో పాటు కీమోథెరపీ, రేడియోథెరపీ అవసరమవుతుంది. ఇతర అవయవాల నుంచి గుండెకు వ్యాపించిన క్యాన్సర్ అయితే అసలు క్యాన్సర్‌కే చికిత్స అందిస్తారు. గుండె క్యాన్సర్‌ను పూర్తిగా నివారించే ప్రత్యేక మార్గాలు లేవు. అయినా పొగాకు అలవాటుకు దూరంగా ఉండటం, రక్తపోటును నియంత్రణలో ఉంచడం, గుండెకు సంబంధించిన లక్షణాలు కనిపిస్తే ఆలస్యం

బొజ్జను తేలిగ్గా తీసుకుంటున్నారా? క్యాన్సర్‌కు ఇదే పెద్ద హెచ్చరిక!

పొట్ట చుట్టూ కొవ్వు పెరిగిందా? అది కేవలం అందం సమస్య అనుకుంటే పొరపాటే. శరీరంలో నిశ్శబ్దంగా పెరుగుతున్న ప్రమాదానికి అది సంకేతం కావొచ్చు. కొన్ని రకాల క్యాన్సర్‌లతో కూడా దీనికి సంబంధం ఉందని వైద్య నిపుణులు చెబుతున్నారు.

లోపలి కొవ్వే అసలు ముప్పు

శరీరంలో ఉండే కొవ్వు అంతా ఒకేలా ఉండదు. కాలేయం, క్లోమ గ్రంథి, పేగుల చుట్టూ పేరుకునే కొవ్వును విసెరల్ ఫ్యాట్ అంటారు. ఇది చర్మం కింద ఉండే కొవ్వుతో పోలిస్తే చాలా చురుగ్గా పనిచేస్తుంది. శరీరంలో ఇన్‌ఫ్లమేషన్‌ను పెంచే పదార్థాలు, హార్మోన్లను విడుదల చేస్తుంది. ఇవి కణాల సాధారణ పనితీరుపై ప్రభావం చూపుతాయి.

క్యాన్సర్‌తో ఎలా సంబంధం?

పొట్ట చుట్టూ పేరుకునే కొవ్వు నేరుగా క్యాన్సర్‌కు కారణం కాదు. కానీ శరీరంలో ఇన్‌ఫ్లమేషన్, హార్మోన్ల అసమతుల్యత, ఇన్సులిన్ నిరోధకత పెరగడానికి దోహదపడుతుంది. ఈ పరిస్థితుల్లో దెబ్బతిన్న కణాలు నాశనం కాకుండా పెరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అదే క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది.

ఈ క్యాన్సర్ల ముప్పు ఎక్కువ

పరిశోధనల ప్రకారం పొట్ట చుట్టూ అధిక కొవ్వు ఉంటే పెద్దపేగు, కాలేయం, క్లోమ గ్రంథి, కిడ్నీ, అన్నవాహిక, గర్భాశయం, మెనోపాజ్ తర్వాత వచ్చే రొమ్ము క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్ ముప్పు పెరగవచ్చు. అధిక బరువు కనీసం 13 రకాల క్యాన్సర్లతో సంబంధం ఉందని అంతర్జాతీయ క్యాన్సర్ పరిశోధన సంస్థ వెల్లడించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ఊబకాయాన్ని క్యాన్సర్‌కు దారితీసే ప్రధాన కారణాల్లో ఒకటిగా గుర్తించింది.

అందానికి అమ్మమ్మ చిట్కా

'ఛలో' సినిమాతో టాలీవుడ్‌లో అడుగుపెట్టిన కన్నడ కస్తూరి రష్మిక మందన్న. ఈ ముద్దుగుమ్మ హీరో విజయ్ దేవరకొండను పెండ్లి చేసుకొని తెలంగాణ కోడలైంది. పుష్ప లాంటి బ్లాక్‌బస్టర్‌లో నటించిన రష్మిక తన భర్త విజయ్‌తో కలిసి 'రణబాలి'లో జతకట్టింది. ముచ్చటగా మూడోసారి దేవరకొండతో నటిస్తున్నా.. పెండ్లి తర్వాత ఈ జంట కలిసి చేస్తున్న మొదటి చిత్రం ఇదే కావడం విశేషం. ఈ సందర్భంగా ఈ బ్యూటీ పంచుకున్న కార్‌వాన్ కబుర్లివి.ఇటీవల షూటింగ్‌లో గాయపడటంతో ఇంటికే పరిమితమయ్యాను. ఇన్నిరోజులు ఇంట్లో ఉండటం నా కెరీర్‌లోనే మొదటిసారి అనుకుంటా. షూటింగ్‌ల వల్ల నిత్యం ఒక చోటు నుంచి మరో చోటుకువెళ్లే నాకు ఇదో కొత్త అనుభవం. పెండ్లయిన తర్వాత కూడా విజయ్, నేను మూడు నెలలపాటు ఒకరినొకరం చూసుకోలేదు. పెండ్లి తర్వాత ఇంట్లోవాళ్లతో గడిపే అవకాశం లభించినందుకు ఒకింత సంతోషంగా ఉంది.రణబాలితో పాటు 'మైసా'లో లీడ్ రోల్ చేస్తున్నాను. ఇందులో గోండు తెగకు చెందిన వారియర్‌లా కనిపిస్తాను. ఈ పాత్ర కోసం శారీరకంగా, మానసికంగా ఎంతో కఠిన శిక్షణ తీసుకున్నాను. ఇందులో నీటి అడుగున శ్వాస బిగబట్టి చేసే యాక్షన్ సీన్ చేశాను.



తనను బాడీ షేమింగ్ చేస్తుండటంపై కత్రినా కైఫ్ స్పందన



ప్రసవానంతరం పెరిగిన బరువుపై సోషల్ మీడియాలో జరుగుతున్న విమర్శలు, బాడీ షేమింగ్ చర్చలపై ప్రముఖ బాలీవుడ్ నటి కత్రినా కైఫ్ స్పందించారు. తన దృష్టిలో నిజమైన అందం అంటే శారీరక, మానసిక ఆరోగ్యంతో ఉండడమేనని స్పష్టం చేశారు. చిత్ర పరిశ్రమలోకి వచ్చిన కొత్తలో కఠినమైన అందాల కొలతలను, నియమాలను అనుసరించినప్పటికీ, అనుభవంతో అందంపై తన దృక్పథం పూర్తిగా మారిపోయిందని తెలిపారు. శారీరక దృఢత్వాన్ని కాపాడుకుంటూ మనసును ప్రశాంతంగా ఉంచుకోవడమే అత్యంత ప్రాధాన్యమైన అంశమని, బయటికి కనిపించే రూపం కంటే వ్యక్తిగత ఆత్మవిశ్వాసమే నిజమైన సౌందర్యమని పేర్కొన్నారు.

ఆ హాలీవుడ్ రీమేక్‌లో ఉచితంగానైనా నటిస్తా: విజయ్ సేతుపతి



విలక్షణ నటనతో దక్షిణ భారతదేశంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న 'మక్కల్ సెల్వన్' విజయ్ సేతుపతి తన రాబోయే చిత్రాలు, హాలీవుడ్ రీమేక్ ఆఫర్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇటీవల దర్శకుడు నిథిలన్ స్వామినాథన్ తనకు 'మహారాజా 2' కథను వినిపించారని, ఆ కథ వినగానే తనకు ఎంతగానో నచ్చిందని వెల్లడించారు. 'మహారాజా' మొదటి భాగం విడుదల కాకముందు కొందరు అనుమానాలు వ్యక్తం చేసినప్పటికీ, తాను మాత్రం సినిమా విజయంపై గట్టి నమ్మకంతో ఉన్నానని గుర్తుచేసుకున్నారు.

నా లుక్ కొత్తగా ఉండడానికి కారణం ఈ కథే

నేచురల్ స్టార్ నాని తన తాజా చిత్రం 'ప్యారడైజ్' ప్రచార కార్యక్రమాల్లో భాగంగా కేరళలో పర్యటించారు. సెప్టెంబర్ 24న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా ప్రెస్‌మీట్‌లో నాని పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తన కెరీర్‌లోనే ఇది అత్యంత ప్రత్యేకమైన చిత్రమని, మునుపెన్నడూ చేయని విభిన్నమైన పాత్రలో కనిపిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మలయాళ చిత్ర పరిశ్రమపై ఆయన ప్రశంసల వర్షం కురిపించారు. 'ప్యారడైజ్' సినిమా విశేషాల గురించి నాని మాట్లాడుతూ, "ఈ సినిమా ఆర్ట్ ఫిల్మ్, కమర్షియల్ ఫిల్మ్‌లకు సరైన మిశ్రమంలా ఉంటుంది. మలయాళ సినిమాల్లో ఉండే లోతైన భావోద్వేగాలు, తెలుగు ప్రేక్షకులు ఇష్టపడే థియేట్రికల్ మూమెంట్స్ రెండూ ఇందులో ఉంటాయి. నా కెరీర్‌లో ఇప్పటివరకు చేసిన చిత్రాలకు ఇది పూర్తి భిన్నంగా ఉంటుంది.



మగవాళ్లకూ పీరియడ్స్ రావాలని మొక్కుకున్నా!

కోలీవుడ్ స్టార్ హీరోయిన్ (శ్రుతి హాసన్) ఓ వైపు నటిగా రాణిస్తూనే.. సింగర్‌గానూ పలు చిత్రాల్లో పాటలు పాడుతూ, వరుస అవకాశాలతో దూసుకుపోతోంది. సినిమాలతో ఇంత బిజీగా ఉన్న శ్రుతి హాసన్ తాజాగా ఓ పాడ్‌కాస్ట్(గ్రాశీఎఖుర్)లో పాల్గొంది. ఈ సందర్భంగా పీరియడ్స్‌మయంలో వచ్చే తీవ్రమైన నొప్పులు, వాటి గురించి సమాజంలో ఉండే అపోహలపై శ్రుతి హాసన్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. "నాకు పాలీసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్(సమస్య ఉంది. ఈ కారణంగా పీరియడ్స్ టైమ్‌లో నేను చాలా బాధ అనుభవిస్తా.నా సినీ కెరీర్ ఆరంభంలో ఈ విషయాల గురించి మాట్లాడేందుకు కొంచెం మొహమాటపడేదాన్ని. దీని గురించి ఎవరూ పెద్దగా చర్చించరని భావించేదాన్ని. కానీ తోటి నటులు తమ మోకాలి సర్జరీ వంటి సమస్యల గురించి చెప్పినప్పుడు డైరెక్టర్లు సెట్స్‌లో సర్దుబాటు చేసేవారు. నేను మాత్రం పీరియడ్స్ గురించి చెప్పడానికి సంకోచించేదాన్ని. మగవాళ్లకు కూడా పీరియడ్స్ వస్తే బాగుంటుంది. అప్పుడు ఆటోమేటిక్‌గా వర్క్ కాంట్రాక్టుల్లో పీరియడ్ సెలవులు కూడా వచ్చి ఉండేవి కదా అని నేను అనుకునేదాన్ని.అంతేకాకుండా పురుషులకు



కూడా నెలసరి రావాలి.. అప్పుడే మహిళలు పడే బాధ వాళ్లకు తెలుస్తుందని నేను దాదాపు వెయ్యి సార్లు దేవుడిని ప్రార్థించి ఉంటా. అయితే ఒకసారి నేను పీరియడ్ విషయం చెప్పినప్పుడు, ఆ దర్శకుడికి కూతురు ఉండటంతో ఆ కష్టాన్ని అర్థం చేసుకుని నాకు పూర్తి సహకారం అందించారు. ఆ సంఘటన తర్వాతే నా ఆలోచనా విధానంలో మార్పు వచ్చింది" తెలిపిందీ ముద్దుగుమ్మ. శ్రుతి ప్రస్తుతం విజయ్ సేతుపతితో కలిసి 'ట్రెయిన్', దుల్కర్ సల్మాన్ హీరోగా తెరకెక్కుతున్న 'ఆకాశంలో ఒక తార' సినిమాల్లో నటిస్తోంది.

సమవర్తి కథాంశానికీ మా ఊరికీ దగ్గరి పోలిక

సత్యదేవ్‌హీరోగా నటిస్తున్న 16వ చిత్రం 'సమవర్తి'. ఈ సినిమాను అజయ్‌నాగ్ వీ దర్శకత్వంలో శివచరణ్‌రెడ్డి జక్కిడి, శశిధర్‌రెడ్డి పడమటి నిర్మిస్తున్నారు. గణవి లక్ష్మణ్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ ఎకోలాజికల్ యాక్షన్ థ్రిల్లర్(లో శ్రీకాంత్, దిలీప్ పోతన్, రాజీవ్ కనకాల, రవీంద్ర విజయ్, మోహన్ భగత్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. త్వరలోనే తెలుగు, తమిళ, కన్నడ, మలయాళంలో రిలీజ్ కానున్న ఈ మూవీ టీజర్ లాంఛ్ ఈవెంట్‌ను మేకర్స్ హైదరాబాద్‌లో శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హీరో సత్యదేవ్ మాట్లాడుతూ.. "సమవర్తి' లాంటి బ్యూటిఫుల్ మూవీ నాకు దక్కడం సంతోషంగా ఉంది. దక్షిణ భారత్‌లో ఎన్ని అడవులు ఉన్నాయో అన్నింట్లో మేము షూటింగ్ చేశాం. మాకొక గ్రేట్ అడ్వెంచర్ అనిపించింది" అన్నారు.



కథానాయకి గానవి లక్ష్మణ్ మాట్లాడుతూ.. "ఈ సినిమాలో నటించాలని బలంగా కోరుకున్నా. మాది చిక్ మంగళూరు ప్రాంతం. చుట్టూ అడవులతో, జంతువులతో ఉన్న అందమైన ప్రదేశం. అడవి, అక్కడి నుంచి వచ్చే జంతువులతో మా ప్రాంతంవాళ్లు ఎదుర్కొన్న అనుభవాలను మా నాన్న కథలుగా చెప్పేవారు.హ్యూమన్, నేచర్ వంటి అంశాలు ప్రధానంగా ఉన్న ఈ కథ నా దగ్గరకు వచ్చినప్పుడు హ్యాపీగా అనిపించింది" అని తెలిపింది. డైరెక్టర్ అజయ్ నాగ్ మాట్లాడుతూ.. "సత్యదేవ్‌కు ఒక థియేట్రికల్ బ్లాక్‌బస్టర్ సినిమా 'సమవర్తి'తో ఇవ్వబోతున్నాం.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.